జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

సంపుటి 16 సంచిక 152 విశాఖపట్నం ఆదివారం 28 జనవరి 2024 8 పేజీలు వెల : 5.00



SNEHA MACS LTD
Ph : 040-23233989
"THE SNEHA MUTUALLY AIDED CO-OPERATIVE THRIFT AND CREDIT SOCIETY LIMITED"
Regd. No. TS/ DCO/HYD/MACS/2017?314 Dt 30th May 2017
స్నేహ పెన్షన్ స్కీమ్
చేరండి ఈ సువర్ణావకాశాన్ని సద్వినియోగం చేసుకోండి
01 జనవరి 2021 నుండి 7 సం॥ల పాటు డిపాజిట్ చేసిన వారికి డబుల్ ఎమౌంట్ ఇవ్వబడును
సంవత్సరానికి 11% వడ్డీ ఇవ్వబడును
మీ డిపాజిట్ లభించే వడ్డీ
రూ. 1,00,000/- రూ. 11,000/-
రూ. 5,00,000/- రూ. 55,000/-
రూ. 10,00,000/- రూ. 1,10,000/-
మీ మనవళ్ళకు మరియు మనవరాళ్ళకు చదువకు, పెళ్ళికోసం కానుకగా మీ డిపాజిట్ 7 సం॥లకే రెట్టింపు (Double)
డాక్టర్ కె. శివభాగ్యారావు IRS, VRS చైర్మన్
ఎస్. రామకృష్ణ మ్యాక్స్ ప్రెసిడెంట్, సెల్: 9133312134


## ఉత్తరాంధ్రపై జగన్ ఫోకస్..

# దూకుడు !

## స్పీడ్ గేర్ మోడ్‌లో లీడర్లు




అమరావతి, ప్రజాపాలన ప్రతినిధి:

- ఏపీలో స్పీందదుకున్న పాలిటిక్స్
- ఉత్తరాంధ్రాలో సీఎం జగన్
- భీమిలి వేదికగా సమరశంఖారావం
- పార్టీ కేడర్‌కు దశ , దిశ నిర్దేశం
- రాయలసీమలో పసుపు దళపతి చంద్రబాబు
- పీలేరు, ఉరవకొండలో భారీ సభలు
- అడుగడుగునా వైసీపీపై నిప్పులు
- దక్షిణ కోస్తాలో షర్మిల పర్యటన
- కాంగ్రెస్ పార్టీ కేడర్‌తో సమావేశాలు
- వైసీపీ అసమ్మతికి నేతలకు గాలం

ఏపీలో ఎన్నికల రణరంగానికి ప్రధాన రాజకీయ పార్టీలు కదం తొక్కుతున్నాయి. ప్రధాన ప్రతిపక్ష పార్టీలను మట్టి కరిపించాలనే ధ్యేయంతో అధికార వైసీపీనేత, సీఎం జగన్యుద్ధానికి సిద్ధం అంటూ సమర శంఖారావాన్ని పూరిస్తుండగా.. తమ పసుపు సేన కదన చైతన్యానికి ప్రధాన ఉమ్మడి ప్రతిపక్షం టీడీపీ, జన సేన ఉవ్విళ్లూరుతూ... రా కదలి రా అని పిలుపును ఇస్తున్నాయి. ఇక గత పదేళ్లుగా అంపశయ్యపై కోమాలో కొట్టిమిట్టాడిన కాంగ్రెస్పార్టీ సైతం.. తమ సైనికులల్లో పునరుత్తేజానికి కంకణం కట్టుకుని ఊరూరా పర్యటనలు ప్రారంభించింది. ఒకే రోజున ఈ మూడు పార్టీలు తమ కార్యక్రమాలతో జనంలోకి దూసుకు పోతున్నాయి. భీమిలీలో సీఎం జగన్ప్రభుత్వ అనుకూల ఓటును బ్యాంకును పదిల పర్చే క్రతువుకు సిద్ధం అయ్యారు. కడప, అనంతపురం జిల్లాల్లో టీడీపీ అధినేత చంద్రబాబు రా కదలిరాసభకు సన్నద్ధమయ్యారు. ఏపీ కాంగ్రెస్ అధినేత్రి వైఎస్షర్మిలాఎక్కడాతగ్గటం లేదు. శనివారంబాపట్ల, ఒంగోలు, నెల్లూరు జిల్లాల్లో పర్యటిస్తున్నారు. ఏతావాతా .. ఈ మూడు పార్టీలు ఎన్నికల జాతరకు శ్రీకారం చుట్టాయంటే... అతిశయోక్తి కాదు.

### పసుపు దళపతి శంఖారావం

ఇప్పటికే రా కదలి రా పేరిట ఎన్నికల ప్రచారంతో తెలుగుదేశం పార్టీలో ఉత్సాహం ఉరకలు తొక్కుతోంది. అధికార పార్టీపై టీడీపీ అధినేత నిప్పుల వర్షం కురిపిస్తున్నారు. ఒకవైపు విశాఖ జిల్లా భీమిలిలో అధికార పార్టీ వైసీపీ భారీ బహిరంగ సభను ఏర్పాటు చేయగా... ఇందుకు పోటీగా చంద్రబాబు కూడా తమ రథాన్ని పరుగులు తీయిస్తున్నారు. శనివారం నుంచి 3 రోజుల పాటు తెలుగు దేశం పార్టీ అధినేత చంద్రబాబు 'రా కదలి రా' బహిరంగ సభల నిర్వహణకు సన్నద్ధమయ్యారు. శనివారం పీలేరు, ఉరవకొండ అసెంబ్లీ నియోజకవర్గాల్లో చంద్రబాబు బహిరంగ సభలు నిర్వహించనున్నారు. ఉదయం గన్నవరం విమానాశ్రయం నుంచి బయలు దేరిన చంద్రబాబు తిరుపతి చేరుకున్నారు. ఇక తిరుపతి నుంచి హెలికాప్టర్ లో పీలేరు మండలంలోని వేపులబయలుకు చేరుకున్నారు. అనంతరం సాయంత్రం ఉరవకొండ బహిరంగ సభలో పాల్గొంటారు. 28న నెల్లూరు రూరల్, పత్తికొండల్లో29న రాజమండ్రి రూరల్, పొన్నూరులో భారీ బహిరంగ సభలను ఏర్పాటు చేస్తున్నారు.



### ఎన్నికల వరాలకు సీఎం జగన్ సిద్ధం..

ఏపీలో 2024 ఎన్నికల వేడి రాజుకుంది. ఎన్నికల జోష్తోసీఎంజగన్ శంఖారావం మార్మోగనుంది. విశాఖ జిల్లా భీమిలి నియోజకవర్గం సంగివలసలో భారీ సభకు వైసీపీ సర్వ సన్నద్ధమైంది. ఈ సభలో వైసీపీ కేడర్ కు సీఎం జగన్దిశా నిర్దేశం చేస్తారు. ఎన్నికల వరాలను ప్రకటిస్తారు. తాను అమలు చేసిన సంక్షేమ ఫలాల రుచిని వివరిస్తారు. ప్రతిపక్షాల ప్రభుత్వ వ్యతిరేక ప్రచారాన్ని తిప్పి కొట్టనున్నారు. సభకు పెద్ద ఎత్తున జనం బయలుదేరారు. ర్యాంప్ వాక్ తో కార్యకర్తల మధ్యకు జగన్ వెళ్తూ ప్రసంగించేలా సర్వం సిద్ధం చేసారు.భీమిలిలో జన సంద్రం హోరు వినిపించేలా... ఈ సభను వైసీపీ ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. అంతే కాదు, విపక్ష పార్టీల ఆరోపణలు..కుమ్మక్కు రాజకీయాలు..తెర వెనుక వ్యవహారాలను వివరిస్తూ..మరోసారి గెలిచేందుకు ఎలా వ్యవహరించాలో కార్యకర్తలకు దిశా నిర్దేశం చేయనున్నారు.ఈ సభా వేదిక నుంచి ఈ 56 నెలల కాలంలో తన ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమం సామాజిక న్యాయం గురించి సీఎం జగన్ వివరించనున్నారు.ఈ సభకు లక్షలాది మంది తరలి వచ్చేలా ఉత్తరాంధ్ర వైసీపీ నేతలు పథకం రచించారు. భారీగా జన సమీకరణ చేశారు. ఉత్తరాంధ్రలోని 34 అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి కార్యకర్తలు ఈ సభకు హాజరు కానున్నారు.

### ఇక జనంలో షర్మిల వాగ్బాణాలు

పీసీసీ చీఫ్ గా బాధ్యతలు స్వీకరించిన షర్మిలరెడ్డి పక్కా వ్యూహంతో జనంలోకి వెళ్తున్నారు. మరీ ముఖ్యంగా దివంగత సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి ఆత్మబంధువుగా పేరొందిన కేవీ రామచంద్రరావు షర్మిల వెన్నంటే ఉంటున్నారు. అడుగడుగునా ఆమెకు సలహాలు, సూచనలు ఇస్తున్నారు. ఇక కాంగ్రెస్ శ్రేణుల్లో మరింత ఉత్సాహం కనిపిస్తోంది. వైసీపీలో సీట్లు రాని నాయకులు, అధికార పక్షంపై అసమ్మతి వర్గం.. కాంగ్రెస్ గూటిలో చేరుతుంటే... షర్మిలా ఏపీలోని అన్ని జిల్లాల్లోనూ పర్యటనలు ప్రారంభించారు. వైసీపీలో అంతర్గత పేచీలకు చిరునామాగా మారిన బాపట్ల, ఒంగోలు, నెల్లూరు జిల్లాల్లో శనివారం పర్యటిస్తున్నారు. ఇక షర్మిల తన దైన శైలిలో ప్రసంగాలు చేస్తూ.. వైసీపీలోనే కాదు, టీడీపీ, జనసేన, బీజేపీలను ఉతికి ఆరేస్తున్నారు. బీ అంటే బాబు, జే జగన్ , పీ పవన్ అని సెటైర్లు గుప్పిస్తున్నారు. టీడీపీ, జనసేన, వైసీపీ నాయకులందరూ బీజేపీ కట్టు బానిసలని వ్యాఖ్యానిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హోదా దక్కనీయని ఈ పార్టీలను ఎండగడుతానని, సీఎం జగన్పైనా తీవ్రస్థాయిలో విరుచుకుపడుతున్నారు. ఇలాంటి హోరాహోరీ మాట యుద్ధానికి శనివారం ఏపీ ఓ వేదిక కానుంది. ఎవరి వ్యాఖ్యలు ఎలా ఉంటాయో? అనే ఉత్కంఠతతో రాజకీయ వర్గాలు ఎదురు చూస్తున్నాయి.



# 175కు 175 సీట్లు గెలుపే మన టార్గెట్: సీఎం జగన్



రాష్ట్రంలోని 175 సీట్లకు 175 సీట్లు గెలుపే మన టార్గెట్ అని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అన్నారు. భీమిలిలో నిర్వహించిన సిద్ధం సభలో జగన్ మాట్లాడుతూ ఈ యుద్ధంలో గెలుపు మనదేనన్నారు. భీమిలిలో అటు సముద్రం.. ఇటు జన సంద్రం కనిపిస్తోందన్నారు. మనం చేసే మంచి పనులే మనల్ని గెలిపిస్తాయన్నారు. ఇక్కడ ఉన్నది అభిమన్యుడు కాదు.. అర్జునుడన్నారు. ఈ అర్జునుడికి తోడు దేవుడితో పాటు ప్రజలు ఉన్నారన్నారు. అటువైపు వెన్నుపోట్లు, పొత్తులు, ఎత్తులు, జిత్తులు అన్నారు. చంద్రబాబుకు ఒంటరిగా పోటీ చేసే ధైర్యం లేదన్నారు. చంద్రబాబు తో సహా అందరినీ ఓడించాలన్నారు. ఇటు పాండవులు ఉంటే.. అటు కౌరవులు ఉన్నారన్నారు. ఈ యుద్ధంలో వైసీపీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలన్నారు. చంద్రబాబుకు ఒంటరిగా పోటీ చేసే ధైర్యం లేక పొత్తుల కోసం దత్త పుత్రుడితో పాటు ఇతరుల కోసం వెంపర్లాడుతున్నారన్నారు. మేనిఫెస్టోను బైబిలు, భగవద్గీతగా భావిస్తున్నామన్నారు. గత పాలకులు మేనిఫెస్టోను చెత్తబుట్టల్లో పడేశారన్నారు. 99శాతం హామీలను అమలు చేసిన పార్టీ వైసీపీనేనన్నారు. కొత్త హామీలతో గారడీ చేయాలని చంద్రబాబు చూస్తున్నారన్నారు. 175 స్థానాల్లో పోటీకి వాళ్లకు అభ్యర్థులు కూడా లేరన్నారు. 2019లో వచ్చిన 23 స్థానాలు కూడా టీడీపీకి రావని జగన్ అన్నారు. 56 నెలల పాలనలో అన్ని రంగాలను అభివృద్ధి చేశామన్నారు.

### తిరుమలలో పోటెత్తిన భక్తజనం

తిరుమల: తిరుమలలో భక్తుల రద్దీ అనూహ్యంగా పెరిగింది. తిరుమల కొండ నిండా భక్తులే ఉన్నారు. వరుస సెలవులు వీకెండ్ కావడంతో భక్తులు భారీగా తరలివచ్చారు. తమిళనాడు, కర్ణాటక భక్తులు భారీగా తిరుమలకుతరలి వచ్చారు. తిరుమల శ్రీవారి దర్శనానికి కి 25 గంటల సమయం పడుతోంది. తిరుమలలో ఎటు చూసిన గోవిందా గోవిందా అంటూ భక్తులు క్యూలైన్ లోకి చేరుకుంటు న్నారు. ఇప్పటికే వైకుంఠం క్యూ కాంపెక్స్ లోని అన్ని కంపార్టుమెంట్లు నిండిపోయాయి.

### ఎన్డీఏలోకి నితీష్ కుమార్ !

- నేడు బీజేపీ కార్యవర్గ సమావేశం



బీహార్ లో రాజకీయ పరిణామాలు మారిపోయాయి. నితీశ్ కుమార్ మరోసారి బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ పొత్తు పొట్టుకుంటారని చర్చ జరుగుతోంది. ఈ సస్పెన్స్ ఇలా కొనసాగుతుండగానే బీజేపీ విస్తృత కార్యవర్గం సమావేశానికి శనివారం పిలుపునిచ్చింది. ఈ సమావేశం సాయంత్రం 4 గంటలకు పాట్నాలో జరగనుంది. బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, బీహార్ ఇన్‌చార్జి వినోద్ తావ్డే హాజరవుతున్నారు. అయితే ఈ సమావేశానికి ఎంపీలు, ఎమ్మెల్యేలందరూ హాజరుకావాలని ఆదేశాలు అందాయి.ఈ పరిణామంతో నితీష్ కుమార్ ఎన్డీఏ కూటమిలో మరోసారి చేరడం ఖాయమైనట్టు తెలుస్తోంది. అయితే నితీష్ రాకపై బీజేపీ నాయకులకు అయిష్టత వ్యక్తం చేస్తున్నట్టు తెలుస్తోంది. జేడీ (యూ) చీఫ్‌తో సంబంధాలు పునరుద్ధరించుకోవడంపై పలువురు బీజేపీ కార్యకర్తలు అసంతృప్తితో ఉన్నారు.

## నేడు బాపట్లలో ఆల్ తెలుగు ప్రజా పార్టీ ఆత్మీయ సమావేశం

**హాజరు కానున్న పార్టీ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కటికల శివ భాగ్యారావు...**

బాపట్ల(ప్రజాపాలన ప్రతినిధి):అణగారిన వర్గాలకు అధికారంకోసం, బీసీని ముఖ్యమంత్రిని చేయాలనే లక్ష్యంతో, ప్రతీ కుటుంబం లక్షాధికారులు కావాలనే సంకల్పంతో ఏర్పాటైన ఆల్ తెలుగు ప్రజాపార్టీ ఆత్మీయ సమావేశం బాపట్ల ప్రెస్ క్లబ్ లో నేడు నిర్వహించనున్నట్లు బాపట్ల పార్లమెంట్ నియోజకవర్గ పరిశీలకులు కాగితపు వర ప్రసాద్ తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా పార్టీ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కటికల శివ భాగ్యారావు హాజరవుతారని ఆయన ఓ ప్రకటనలో తెలిపారు. బాపట్ల అసెంబ్లీ నియోజకవర్గం నుండి డాక్టర్ కటికల శివ భాగ్యారావు పోటీ చేస్తున్న దరిమిలా ఈ సమావేశానికి పెద్ద ఎత్తున కార్యకర్తలు, నాయకులు హాజరై విజయవంతం చేయాలని ఆయన బాపట్ల నియోజకవర్గ నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

# జగనన్నే.. జలగండం

- రాయలసీమకు నీళ్లేవి
- జగన్ పాలనలో పేదోడి బతుకు చితికింది
- మీ బాధలన్నీ తప్పకుండా తీరుతాయి
- పీలేరు సభలో టీడీపీ అధినేత చంద్రబాబు



పీలేరు, ప్రజాపాలన ప్రతినిధి: ఇదే రాష్ట్రం, ఇదే ప్రజలు, ప్రభుత్వమే మారింది.. నాడు లేని పన్నులు ఇప్పుడు ఎందుకు పెరిగాయి. నాడు లేని అప్పులు నేడు ఎందుకు పెరిగాయి. పేదవాడి బతుకు చితికిపోయింది. నిత్యావసర ధరలు పెరిగిపోయాయి. పప్పులు, చక్కెర, పెట్రోలు, డీజెలు ధరలు పెరిగిపోయాయి. బడ్జెట్ పెరిగింది. జీఎస్టీ ఆదాయం పెరిగింది. కానీ, ఈ వీర బాదుడేంటీ? బాదుడే బాదుడు మనకు కావాలా? అని టీడీపీ అధినేత చంద్రబాబు పీలేరులో ప్రజలను ప్రశ్నించారు. అన్నమయ్య జిల్లా పీలేరులో శనివారం టీడీపీ ఏర్పాటు చేసిన 'రా కదలిరా' భారీ బహిరంగ సభలో చంద్రబాబు మాట్లాడుతూ.. ఈ దుర్మార్గుడి పాలనలో ఒక్క పరిశ్రమ రాలేదు.. సీమకు నీళ్లు ముఖ్యం, నేను రాయలసీమ బిడ్డను.. నాలో ప్రవహించేది రాయలసీమ రక్తం.. రాయలసీమను రతనాల సీమగా మార్చాలనే టీడీపీ ప్రభుత్వం రూ.12,500 కోట్లు ఖర్చు పెట్టిందని, సాగునీటి ప్రాజెక్టులకు ఈ జగన్ ఏం పొడిచాడు.. ఈ సైకో జగన్ ఒక్క పైసా ఖర్చు చేశాడా? అని ప్రశ్నించారు.

**పీలేరుకు నీళ్లు వచ్చాయా?**

ఈ జగన్ ప్రభుత్వాన్ని ఏమని ప్రశ్నించాలి. ఈ దుర్మార్గుడి పాలనలో అన్నమయ్య ప్రాజెక్టు గండి పడితే 40 మంది కొట్టుకు పోయారని చంద్రబాబు మండిపడ్డారు. 400 ఇళ్లు దెబ్బతిన్నాయని, బాధితులకు నష్టపరిహారం చెల్లించారా? ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కుటుంబానికి లక్ష రూపాయలు మేము అందించామని అన్నారు. ఈ సీఎం రూ.10లు ఇచ్చి రూ.100లు దోచుకోవటం జగనన్న పాలసీ అని, బటన్ నొక్కాను, బటన్ నొక్కాను అని చెబుతున్నాడని, బటన్ నొక్కి ఎంత దోచుకున్నావో చెప్పాలని ప్రశ్నించారు. ఎన్నికలు వచ్చాయి.. ఇక అబద్ధాలు పెరిగిపోతున్నాయి. ఆయన ఏం చదువుకున్నాడో గానీ, అబద్ధాలు చెప్పటంలో పీహెచ్డీ చేశాడని ధ్వజమెత్తారు. నాడు నాణ్యమైన కరెంటును రూ.200లకే మేము ఇస్తే.. ఇప్పుడు కరెంటు బిల్లు రూ.1000 కి పెరిగిందని, కరెంటు కోతలు పెరిగాయన్నారు. కాయకష్టం చేసే కూలీలు సాయంత్రం ఓ పెగ్గు మందు తాగుతారని, నాడు రూ.60 ఉన్న క్వార్టర్ మందు ఇప్పుడు రూ.200కు పెరిగిందన్నారు.

**జగనన్న జలగండం..**

రాష్ట్రానికి జగనన్న జలగండం పట్టుకుందని చంద్రబాబు సెటైర్ వేశారు. నదుల్లో ఇసుక ఉచితంగా ఇస్తే ఇప్పుడు ఇసుక బంగారమైపోయిందని, ఇసుక దొంగలు పెరిగిపోయారన్నారు. రాయలసీమ రతనాల సీమ కావాలంటే టీడీపీ అధికారంలోకి రావాలన్నారు. మహిళలు, రైతులు, నిరుద్యోగుల కష్టాలు తీరాలంటే టీడీపీ, జనసేన అధికారంలోకి రావాలని చంద్రబాబు పిలుపునిచ్చారు.


స్నేహ హౌసింగ్ కాలనీ
అనకాపల్లి జిల్లా...
నరసాపురం గ్రామంలో... వెంకన్నపాలెం దగ్గర
స్నేహ గ్రూప్ ఆధ్వర్యంలో సభ్యులకు కో-ఆపరేటివ్
విధానంలో ఒక కాలనీ నిర్మిస్తున్నాం...
ఆసక్తిగల వారు త్వరపడండి...!
కె.బి.ఎల్.యు. ప్రెసిడెంట్
సెల్ : 9951956444
హెచ్.పి.సి.ఎల్., డిజిఎం రిటైర్డ్
బి. అప్పారావు, సెక్రటరీ
సెల్ : 091 98660 50506
ఎస్.బి.ఐ., డి.జి.ఎం. రిటైర్డ్
ఎ. పున్నారావు. ట్రెజరర్
సెల్ : 9581616209
కెనరాబ్యాంక్ చీఫ్ మేనేజర్ రిటైర్డ్

## వాడ వాడల రామసేన నేటి నుండి సభ్యులు నమోదు



గోకవరం ప్రజా పాలన జనవరి 27గోకవరం మండలం పరిధిలో విశ్వహిందు ధర్మ పరిరక్షణ రామసేన సభ్యత్వం నమోదు కార్యక్రమం నేటి నుండి ప్రారంభించినట్లు విశ్వహిందు ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాస్ రావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎండి కె ఎస్ పి వి పిన్స్ లే అవుట్ లో ఉన్న కార్యాలయం లో నేడు మొదటి గా నాతో ఈ నమోదు కార్యక్రమం ప్రారంభించినట్లు తెలియజేసారు. హిందూ ధర్మ పరిరక్షణ కోసం ప్రతి ఒక హిందు బంధువు ముందుకు వచ్చి,తమ సభ్యత్వం నమోదు చేసుకోవాలని,ప్రతి గ్రామంలో ఈ నమోదు కార్యక్రమం ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో విశ్వహిందు ధర్మ పరిరక్షణ రామసేన సభ్యులు మామిడి అయ్యప్ప,వరసాల ప్రసాద్,తామర్ల రాంబాబు,ఇనుకోటి బాపన్న దొర,వల్లూరి జగన్నాధ శర్మ తదితరులు పాల్గొన్నారు.

## వీఆర్ఏ కు ఉత్తమ సేవా పురస్కారం



గోకవరం ప్రజా పాలన జనవరి 27 గోకవరం తాసిల్దార్ కార్యాలయంలో రెవెన్యూ గ్రామ సహాయకులు పనిచేస్తున్న ప్రశాంత్ కుమార్ ను జిల్లా కలెక్టర్ మాధవి లత చేతుల మీదుగా ఉత్తమ సేవ గౌరవ పురస్కారాన్ని అందుకున్నారు రిపబ్లిక్ డే వేడుకలు సందర్భంగా శుక్రవారం రాజమండ్రిలో జిల్లా కలెక్టర్ మాధవి లత చేతుల మీదుగా ప్రశాంత్ కుమార్ అవార్డు అందుకున్నారు అవార్డ్ అందుకున్న ప్రశాంత్ కుమార్ ను తాసిల్దార్ ఏ శ్రీనివాస్ ఆర్ ఐ ఇందిరా అభినందించారు

## జనవరి 28న శ్రీశ్రీశ్రీ పరమహంస పరిరాజ్యత సరస్వతి స్వామీజీ మచిలీపట్నం పర్యటన..

**ఆహ్వాన పత్రాన్నివిడుదల చేసిన మానవత స్వచ్ఛంద సేవా సంస్థ**

మచిలీపట్నం జనవరి 27 ప్రజాపాలన... మచిలీపట్నం మానవతా



స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో జనవరి 28వ తారీకు పరాసుపేట లో ఏర్పాటు చేసిన శ్రీ సైర్యానంద సరస్వతి స్వామీజీ అనుగ్రహ భాషనం కార్యక్రమ కరపత్రాలను శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మచిలీపట్నం శాఖ అధ్యక్షులు పి. సాయి కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ గుడివాడకు చెందిన శ్రీ శ్రీ శ్రీ పరమహంస పరిరాజ్యత సరస్వతి స్వామీజీ అనుగ్రహ భాషణం కార్యక్రమం ఆదివారం ఉదయం 10 గంటలకు పరాసుపేట మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ బాలికల ఉచిత హాస్టల్ ప్రాంగణంలో ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి పట్టణానికి చెందిన పలువురు సేవా తత్పురులను. ఆహ్వానించినట్లుగా తెలియజేశారు. ఈ సందర్భంగా సంస్థ ప్రధాన సలహా సలహాదారులు లంకిశెట్టి బాలాజీ కరపత్రాలను ఆవిష్కరించారు. జిల్లా డైరెక్టర్ ముదిగొండ శాస్త్రి మాట్లాడుతూ తల్లి తండ్రి లేని మరియు నిరుపేద కుటుంబాలు చెందిన ఇంటర్ డిగ్రీ చదివే ఆడపిల్లలకు సంస్థ ద్వారా ఉచిత వసతి భోజనం ఫీజులు కట్టి చదివించడం జరుగుతుందని తెలియజేశారు. సేవ తత్పరులు ఈ సేవా కార్యక్రమంలో భాగస్వాములు కావాలని ముదిగొండ శాస్త్రి అన్నారు.సంస్థ ఉపాధ్యక్షులు కాపురపు చంద్రశేఖర రావు మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలను ఆదుకోటమే మానవత స్వచ్ఛంధ సేవా సంస్థ ప్రధాన ఉద్దేశం అని,గత రెండు సంవత్సరాలుగా మచిలీపట్నంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూతని ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ మచిలీపట్నం ఇంచార్జ్ బండు రామకృష్ణ ఆర్థిక సాయం

మచిలీపట్నం జనవరి 27 ప్రజాపాలన: జనసేన పార్టీ ఇంచార్జ్ బండి రామకృష్ణ మాట్లాడుతూ గణేశ్ తనయుడుకి హృదయ సంబంధితవ్యాధి కారణంగా శస్త్రచికిత్స జరిగిందని అన్నారు. రెక్కాడితే గానిడొక్కాడని నిరు పేదకుటుంబానికి పొతేపల్లి జనసైనికుల సహకారంతో 20,000వేలరూ ఆర్థిక సహాయం అందించామన్నారు పోతేపల్లి జనసైనికులు స్ఫూర్తి మరువలేనిదని తమ కష్టంలో కొంత భాగాన్ని సేవా కార్యక్రమాలకు వినియోగిస్తూ ఇప్పటివరకు లి3లక్షల 50 వేలలి రూపాయలు ఒక్క పోతేపల్లి గ్రామంలో ఆపదలో ఉన్నవారికి ఆర్థిక సహకారం అందించడానికి వారి వంతు చేయూతనిచ్చారని తన వంతు సహకారం అందించానని బండి రామకృష్ణ తెలిపారుజనసేన పార్టీ నగర అధ్యక్షుడు గడ్డంరాజు మాట్లాడుతూ పోతేపల్లి జనసైనికులుమానవసేవే మాధవ సేవ అని రాష్ట్ర అధ్యక్షులు పవన్ కళ్యాణ్లి స్ఫూర్తి జనసేన పార్టీ ఇంచార్జ్ బండిరామకృష్ణ ఆదర్శంగా తమ కష్టార్జితం లో కొంత భాగాన్ని ఆపదలో ఉన్న వారికి ఇన్చార్జి బండిరామకృష్ణ సహకారంతో పోతే పల్లి గ్రామంలో క్యాన్సర్ పేషెంట్స్ లకు,అగ్ని ప్రమాద బాధితులకు,మెరుగైన వైద్యం కొరకు, హఠాత్తుగా మరణించి ఆపదలో ఉన్నవారికి, వృద్ధులకు, పేదరికంలో ఉండి పిల్లల చదువులకు ఇబ్బంది పడుతున్న వారికి పోతేపల్లి గ్రామంలో వివిధ సేవా కార్యక్రమాలు చేపట్టి ఆదర్శంగా నిలిచారని గడ్డం రాజు తెలిపారు

# తెల్లవారగానే అమ్మ అవ్వ చేతిలో 3 వేల పింఛన్




ఉయ్యూరు(కాటూరు): జనవరి 27 ప్రజాపాలన :రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ శనివారం ఉయ్యూరు మండలం కాటూరు గ్రామంలో స్వయం సహాయక సంఘాల మహిళలతో సమావేశం నిర్వహించి, వైయస్సార్ ఆసరా పథకం నాలుగో విడత నమూనా చెక్కులు పంపిణీ జేశారు. కాటూరు, ముదునూరు, బోళ్లపాడు, కలవపాముల, కడవకొల్లు, సాయి పురం గ్రామాలకు చెందిన స్వయం సహాయక సంఘాల మహిళలతో నిర్వహించిన ఈ సమావేశంలో ఈ 6 గ్రామాలకు సంబంధించి 437 గ్రూపులకు చెందిన 4281 మంది సభ్యులకు 3.23 కోట్ల రూపాయల నమూనా చెక్కు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ భారతదేశంలో 28 రాష్ట్రాలలో ఏ ముఖ్యమంత్రి అమలు చేయని విధంగా, మహిళ స్వయం సహాయ సంఘాలకు రుణమాఫీ గావించి డబ్బులు వేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగనన్నే అన్నారు. 2019లో అప్పటివరకు డ్వాక్రా మహిళ గ్రూపులకు ఉన్న అప్పు రుణమాఫీ చేస్తానని హామీ ఇచ్చి, ముఖ్యమంత్రి కాగానే వైయస్సార్ ఆసరా పథకాన్ని ప్రవేశపెట్టి, ఇప్పటివరకు 3విడతలుగా మహిళలకు డబ్బులు వేసి, ఇప్పుడు 4వ విడత పంపిణీ చేస్తున్నట్లు, జగనన్న మాట ఇస్తే ఎన్ని ఇబ్బందులు వచ్చినా ఇచ్చిన మాట మీద నిలబడే వ్యక్తి అంటూ మంత్రి కొనియాడారు. మహిళలను లక్షాధికారులుగా చేసిన ముఖ్యమంత్రి జగన్ అంటూ, గ్రూపుకు 20 లక్షల వరకు రుణాలు అందిస్తున్నారని తెలిపారు. ఏ రాష్ట్రంలోనైనా అమ్మఒడి అమలు చేశారా? వైయస్సార్ చేయూత కింద ఏడాదికి రు. 18,750/- ఇచ్చారా? రేషన్ డోర్ డెలివరీ చేశారా? 30 లక్షల మందికి ఇళ్ల స్థలాలు ఏ రాష్ట్రంలోనైనా ఇచ్చారా? అంటూ మంత్రి ప్రశ్నలు సంధించారు. కానీ మన జగనన్న ఇస్తున్నారని, జగనన్నకు మీ చల్లని ఆశీస్సులు అందించాలని మహిళలను కోరారు. డబ్బు శాశ్వతం కాదు, విద్యా విజ్ఞానం శాశ్వతం, విద్య ద్వారానే పేదరికం నిర్మూలన సాధ్యమని నమ్మిన వ్యక్తి జగనన్న, గ్రామాలలో ఇంగ్లీష్ మీడియం విద్య అందుబాటులో లేని పరిస్థితులలో జగనన్న నిరుపేదలు కూడా ఇంగ్లీష్ మీడియంలో చదువుకుని ఎదగాలని ఆశించారని అన్నారు. పౌష్టికాహారంతో కూడిన జగనన్న గోరుముద్ద పథకం అమలు చేస్తున్నారని అన్నారు. జగనన్న విద్యా దీవెన పథకం కింద పేదలు కలలో కూడా ఊహించని విధంగా విదేశీ విద్య కోసం రు.1.25 కోట్ల వరకు అందిస్తున్నారని అన్నారు. గ్రామాల్లో హెల్త్ క్లినిక్ లు ఏర్పాటు చేసి 14 రకాలైన వైద్య పరీక్షలు, 105 రకాల మందులు ఉచితంగా అందిస్తూ అవసరమైతే ఇంటి వద్దకే పోస్టు ద్వారా పంపుతున్నారని, ఇంటి వద్దకే డాక్టర్ను పంపి వైద్య పరీక్షలు చేయిస్తున్నారని, పేదల ఆరోగ్యం పట్ల జగనన్నకు ఎంతో శ్రద్ధ అన్నారు. ఆసరా లబ్ధిదారు కడవకొల్లు గ్రామానికి చెందిన పచ్చి గళ్ళ లత తన కుటుంబం ఎలా అభివృద్ధి చెందిందో తెలియజేస్తూ తన బిడ్డ బీటెక్ చదివితే జగనన్న విదేశీ విద్య కోసం ఇంగ్లాండ్ పంపించాడని జగనన్నకు కృతజ్ఞతలు తెలిపారు. మరో లబ్ధిదారు కలపాల సత్యమని, కలువ పాముల గ్రామంలో ఆసరా చేయూత డబ్బులతో నూడిల్స్ బండి వ్యాపారం చేస్తూ అభివృద్ధి చెందామని తెలిపారు. ఏ ఇబ్బంది వచ్చినా నాకు ఫోన్ చేయండి, నా ఫోన్ నెంబర్ 98480 47522 రాసుకోండి, మీ ఇబ్బందులు తెలుసుకొని చేతనైన సాయం చేయడానికి ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారు. తొలుత మంత్రి డ్వాక్రా సంఘాలు ఏర్పాటు చేసిన స్టాల్స్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఉయ్యూరు మండల ఎంపీపీ చీలి కల్పన, చెరకు అభివృద్ధి మండలి చైర్మన్ రాజులపాటి రామచంద్రరావు, కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ రమాదేవి, మార్కెట్ యార్డ్ చైర్మన్ వల్లభనేని వెంకటేశ్వరరావు, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ జంపాన కొండలరావు, దాసే రవి, కాటూరు గ్రామ సర్పంచ్ కొడాలి ఆశాలత, వివిధ గ్రామాల ఎంపీటీసీలు, సర్పంచులు, ఎంపీడీవో విమాదేవి , తాసిల్దారు మస్తాన్ , వెలుగు సిబ్బంది, వివిధ శాఖల మండల అధికారులు పాల్గొన్నారు.

## సీఎం పాదయాత్రలో ఇచ్చిన మాట నిలబెట్టు కోవాలి..

# మా న్యాయమైన డిమాండ్లు తీర్చాలి: సెర్ప్ జేఏసీ ఏపీ

కంచికచర్ల,జనవరి2 7 (ప్రజా పాలన ప్రతినిధి): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ సెర్ప్ లో పనిచేస్తున్న ఉద్యోగులు తమ ఉ ద్యోగాలు క్రమబద్ధీకరణ కోసం గొల్లపూడి డిఆర్డిఏ వై ఎస్ఆర్ క్రాంతి పథకం ఉద్యోగులు గొల్లపూడిలో స మ్మెలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జేఏసీ సభ్యులు మాట్లాడుతూ 23 సంవత్సరాల నుండి సెర్ప్ లో ఉ ద్యోగులుగా పనిచేస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వం ని ర్వ హిస్తున్న నవరత్నాలలో భాగంగా మా సెర్ప్ ఉద్యో గులు వైఎస్ఆర్ ఆసరా వైఎస్ఆర్ చేయూత నాడు నేడు సున్నా వడ్డీ జగనన్న తోడు జగనన్న కాలనీల నిర్మాణం పేదలకు జీవనోపాధి పెంపొందించడం వంటి ముఖ్యమైన కార్యక్రమాలలో మేము ప్రధాన పాత్ర నిర్వహిస్తున్నాము మాకు న్యాయమైన కోరికలు తీ ర్చడంలో ప్రభుత్వం ఆలస్యం చేస్తుందని గతంలో పా దయాత్ర సమయంలో జగన్మోహన్ రెడ్డి మాకు ఇచ్చి న మాటకు కట్టుబడి ఉండాలని సెర్ప్ ను ప్రభుత్వ సంస్థగా గుర్తించాలని సెర్ప్ ఉద్యోగులందరినీ క్రమ బద్ధీకరణ చేయాలని తెలంగాణ రాష్ట్ర పద్ధతిలో డిఏ తో కూడిన స్కేలును అమలు చేయాలని కారుణ్య ని యామకాలు అమలు చేయాలని పదవీ విరమణ వ యసు 62 సంవత్సరాలు పెంచాలని కోరారు ఈ కా ర్యక్రమంలో రాష్ట్ర జేఏసీ ప్రెసిడెంట్ నాగరాజు ధనుం జయ శోభన్ బాబు శ్రీలక్ష్మి జిల్లా జేఏసీ ప్రెసిడెంట్ కోట భాస్కరరావు ఎన్ గురవయ్య సిసి రవి బి శ్రీను రామకృష్ణ సిబ్బంది పాల్గొన్నారు లో పనిచేస్తున్న ఉ ద్యోగులు తమ ఉ ద్యోగాలకి క్రమబద్ధీకరణ కోసం గొల్లపూడి డిఆర్డిఏ వైఎస్ఆర్ క్రాంతి పథకం ఉద్యోగులు గొల్లపూడిలో న మ్మెలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జేఏసీ సభ్యులు మాట్లాడుతూ 23 సంవత్సరాల నుం డి సర్ఫ్ లో ఉద్యోగులుగా పనిచేస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న నవరత్నాలలో భాగంగా మా సెర్ప్ ఉద్యోగులు వైఎస్ఆర్ ఆసరా వైఎస్ఆర్ చేయూ త నాడు నేడు సున్నా వడ్డీ జగనన్న తోడు జగనన్న కాలనీల నిర్మాణం పేదలకు జీవనోపాధి పెంపొం దించడం వంటి ముఖ్యమైన కార్యక్రమాలలో మేము ప్ర ధాన పాత్ర నిర్వహిస్తున్నాము మాకు న్యాయమైన కోరికలు తీర్చడంలో ప్రభుత్వం ఆలస్యం చేస్తుందని గతంలో పాదయాత్ర సమయంలో జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండాలని సర్ఫును ప్రభు




త్వ సంస్థగా గుర్తించాలని సెర్ప్ ఉ ద్యోగులందరినీ క్రమబద్ధీకరణ చేయాలని తెలంగాణ రాష్ట్ర పద్ధతిలో డిఏ తో కూడిన స్కేలును అమలు చేయాలని కారు ణ్య నియామకాలు అమలు చేయాలని పదవీ విరమ ణ వయసు 62 సంవత్సరాలు పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జేఏసీ ప్రెసిడెంట్ నాగరాజు ధ నుంజయ శోభన్ బాబు శ్రీలక్ష్మి జిల్లా జేఏసీ ప్రెసిడెంట్ కేపీ నాయక్ ఎన్ గురవయ్య కోట భాస్కరరావు సీసీ రవి బి శ్రీను రామకృష్ణ సిబ్బంది పాల్గొన్నారు

## 2024 - 25 సంవత్సరానికి

# రూ.226.32 కోట్ల రూపాయల మిగులు బడ్జెట్కు తీర్మానం...

మచిలీపట్నం జనవరి 27 ప్రజాపాలన :వచ్చే 2024 25 సంవత్సరానికి రూ. 226.32 కోట్ల రూపాయల మిగులు బడ్జెట్కు ఆమోదిస్తూ తీర్మానం చేశామని జిల్లా పరిషత్ చైర్పర్సన్ ఉప్పాల హారిక పేర్కొన్నారుశనివారం నగరంలోని జిల్లా పరిషత్ కన్వెన్షన్ హాలులో జడ్పీ చైర్ పర్సన్ వుప్పాల హారిక ఉమ్మడి కృష్ణా జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం కృష్ణాజిల్లా కలెక్టర్ పి రాజబాబు ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీ రావు ఏలూరు జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ తో కలిసి నిర్వహించారు. ఈ సమావేశం అనంతరం జడ్పీ చైర్ పర్సన్ మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ ఉమ్మడి కృష్ణా జిల్లాలోని ప్రజా ప్రతినిధులు అధికారుల సమన్వయంతో జిల్లాను ప్రగతి పథంలో అగ్ర భాగాన నిలిపేందుకు అన్ని విధాలా కృషి చేస్తున్నామన్నారు. సభ్యులు లేవనెత్తిన సమస్యలు అంశాలపై అధికారులు సానుకూలంగా స్పందించి వివరాలు అందించారన్నారు. ప్రతి ఒక్క అంశం పైన జడ్పీటిసి ఎంపీపీ సభ్యులు కూలంకషంగా



చర్చించారన్నారు. గత సమావేశంలో లేవనెత్తిన అంశాల పైన కూడా తీసుకున్న చర్యల నివేదికను అందజేయడం జరిగిందన్నారు. జిల్లా ప్రజా పరిషత్, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగము, గ్రామీణ నీటి సరఫరా విభాగములతో కలిపి 2024 25 సవరణ బడ్జెట్ అంచనా ప్రారంభ నిలువ రు.211.99,99,440 లు కాగా ఆదాయం అంచనా రు.957,36,88,573లు కాగా ఖర్చు అంచనా రు.9,43,04,90,529 లు కాగా ముగింపు నిలువ రు.226,31, 97,484 లుగా అంచనా వేశామన్నారు. అలాగే 2023 24 సవరణ బడ్జెట్ అంచనా ప్రారంభ నిలువ రు.201,93,09,486లు కాగా, ఆదాయపు అంచనా రు.842,04,41,196 లు కాగా ఖర్చు అంచనా రు.831,97,51,242 లు కాగా ముగింపు నిలువ రు.211, 99,99,440లుగా అంచనా వేసి సభ ఆమోదించిందన్నారు. అలాగే 15వ ఆర్థిక సంఘం నిధుల ద్వారా 2023 24 సంవత్సరంలో విడుదలైన అంచనాల మొత్తం 40 కోట్ల రూపాయలకు గాను రు.37.80,44,589లు వ్యయం చేశామన్నారు. 2024 25 సంవత్సరంలో విడుదలైన అంచనాల మొత్తము 45 కోట్ల రూపాయల గాను వ్యయం అంచనా 45 కోట్ల రూపాయలను ఖర్చు చేయనున్నట్లు చెప్పారు. జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు మంచి మార్కులు సాధించాలనే లక్ష్యంతో 18 లక్షల రూపాయల వ్యయంతో స్టడీ మెటీరియల్ అందజేశామన్నారు అలాగే పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక ట్యూషన్లు నిర్వహించే సమయంలో వారికి 13 లక్షల రూపాయలు తో స్నాక్స్ సౌకర్యం కల్పించామన్నారు. కొందరు ఉ ద్యోగులు అనారోగ్యంతో మృతి చెందగా 44 మంది వారి వారసులకు కారుణ్య నియామకాలు చేపట్టడం జరిగిందన్నారు. జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించుటకు జడ్పీటిసిలు ఎంపీపీలు తమ వంతు సహకారం అందించాలన్నారు. జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు మాట్లాడుతూ జిల్లాలో ధాన్యం సేకరణ సజావుగా జరుగుతుందన్నారు. రైతులు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకుంటే సంబంధిత రైతు భరోసా కేంద్రాల ద్వారా సమీపంలో ఉన్న మిల్లులకు కేటాయించడం జరుగుతుందన్నారు. జిల్లాలో గోనె సంచులకు ఏలాంటి కొరత లేదని 40వేల సంచులను ఆర్.బి.కెలలో సిద్ధంగా అందుబాటులో ఉంచామన్నారు. ఆర్ బికేలలో ఉన్న ప్రమాణాల అనుసరించి ధాన్యం ధరలు నిర్ణయించడం జరుగుతుందని, ప్రభుత్వం నిర్ణయించిన ధరల కంటే బయట ఎక్కువ ధర లభిస్తుంటే బయటనే రైతులు తమ ధాన్యాన్ని అమ్ముకోవచ్చున్నారు. అవనిగడ్డ శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు మాట్లాడుతూ అవనిగడ్డ జాతీయ రహదారి పక్కన మురికి నీటి కాలువ పూడి పోయిందని దాని బాగు చేయించాలన్నారు. మోపిదేవి పాత కరకట్ట పక్కన నివసిస్తున్న వారికి పొసెషన్ ధ్రువీకరణ పత్రాలు లేదా పట్టాలు ఇవ్వాలని కోరారు. ఈ విషయమై సంబంధిత అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని జడ్పీ చైర్ పర్సన్ సూచించారు. ఈ సమావేశంలో కృష్ణాజిల్లా సంయుక్త కలెక్టర్ గీతాంజలి శర్మ, కృష్ణ ఎన్టీఆర్ ఏలూరు జిల్లాల కు చెందిన వివిధ శాఖల జిల్లా అధికారులు, జడ్పీటిసిలు, ఎంపీపీలు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన సింహాద్రి రమేష్ బాబు




అవనిగడ్డ ప్రజాపాలన ప్రతినిధి. జనవరి.27) మోపిదేవి మండల పరిధిలోనిఅభివృద్ధి కార్యక్రమాలను అవనిగడ్డ శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు ప్రారంభించారు. రమేష్ బాబు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి అనే నినాదంతో ప్రతి గ్రామసమగ్ర అభివృద్ధికి జగన్ కృషి చేస్తున్నాడని అన్నారు. పెదకళ్లేపల్లి శివారుఅడపావారి పాలెంలో నూతన గ్రామ సచివాలయాన్ని, రైతు భరోసా కేంద్రాన్నిప్రారంభించారు. మరియు ఉత్తర సిరివోలులంక గ్రామంలో పి.ఎ.సి.ఎస్ గోడౌన్ ప్రారంభించారు. గ్రామాలు అభివృద్ధి లేదనే వారికి గ్రామాల్లోకి వచ్చి చూడాలని అన్నారు. ఎక్కడో కూర్చుని ఏదో వాగటం కాదని గ్రామాల్లోకి వచ్చి తిరగాలని సూచించారు.

## ఎస్.ఈ.బి.దాడుల్లో భారీగా మద్యం పట్టివేత

అనకాపల్లి: అనకాపల్లి మిరియాల కాలనీ ఓ ఇంటిలో భారీగా మద్యం ఉన్నట్లుగా సమాచారం రావడంతో ఎస్.ఈ.బి సీఐ అనిల్ కుమార్ తన సిబ్బంది తో కలిసి దాడులు నిర్వహించారు. వార్డు సచివాలయ పోలీస్, వాలంటరీ సమక్షంలో తలుపులు పగలగొట్టి లోపలికి ప్రవేశించారు. అక్కడ భారీగా మద్యం బాటిల్స్ ను గుర్తించారు. వాటిని స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన మద్యం విలువ సుమారు మూడు లక్షలు ఉంటుందని ఎస్.ఇ.బి అధికారులు అంచనా వేసారు. మద్యం నిల్వ ఉంచిన ఇల్లు ఎవరిది, మద్యానికి సంబంధించిన వ్యక్తుల గురించి అరా తీస్తున్నారు.

## ప్రారంభమైన జగనన్న కాలనీ మంచినీటి పథక పనులు



గుడ్లవల్లేరు జనవరి 27 (ప్రజాపాలన): గుడ్లవల్లేరు జగనన్న హౌసింగ్ కాలనీ మంచినీటి సరఫరా పథకం పంప్ హౌస్, తదితర నిర్మాణ పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. మంచి నీటి సరఫరా పథకం శంకుస్థాపనను స్టానిక ఎంఎల్ఏ కొడాలి శ్రీవెంకటేశ్వరావు(నాని), జిల్లా పరిషత్ ఛైర్మన్ ఉప్పాల హారికలు జనవరి 6న చేసిన సంగతి విదితమే. మంచినీటి పథక పనులను పర్యవేక్షణ చేస్తున్న గుడ్లవల్లేరు గ్రామీణ నీటి సరఫరా ఎఇ కెఎస్వి శివాజీ మాట్లాడుతూ జలజీవన్ మిషన్ నిధులు కోటీ 64 లక్షలతో చేపట్టిన మంచినీటి పథక నిర్మాణంలో భాగంగా తొలుత పంప్ హౌస్, వాటర్ బెడ్స్ పనులు చేపట్టామని, త్వరితగతిన పథకాన్ని పూర్తిచేసి జగనన్న కాలనీలోని సుమారు 1300 ఇళ్ళకు మంచినీటి సరఫరా చేయనున్నట్లు ఎఇ శివాజీ తెలిపారు.

## మేరీస్ స్టెల్లా కళాశాలలో ఘనంగా స్పోర్ట్స్ డే వేడుకలు




విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి : మేరీస్ స్టెల్లా కళాశాలలో ఈ రోజు స్పోర్ట్స్ డే వేడుకలు ఘనంగా జరిగాయి .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా వినాయక ప్రసాద్ సీనియర్ కోచ్ స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా మరియు గౌరవ అతిథిగా టి అనూహ్య ఎంపిడిఓ ఘంటసాల కళాశాల పూర్వ విద్యార్థిని విచ్చేశారు.వినాయక ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థిని కూడా క్రీడల్లో రాణించాలని క్రీడల వల్ల శారీరక దారుఢ్యం పెరుగుతుందని మానసిక వికాసం వ్యక్తిత్వ వికాసానికి క్రీడలు దోహదపడతయని అన్నారు .అంతేకాక కళాశాలలో అంతర్జాతీయ స్థాయిలో క్రీడా వసతులు కల్పిస్తూ విద్యా తో పాటు సర్వతోముఖాభివృద్ధి కి కృషి చేస్తున్నారని కొనియాడారు .కళాశాల పూర్వ విద్యార్థిని ఎంపిడిఓ అనూహ్య మాట్లాడుతూ కళాశాలలో అధ్యాపకులు పూర్తి సహకారం ప్రోత్సాహం తనకు స్ఫూర్తి నిచ్చింది.విద్యార్థినుల యొక్క టాలెంట్స్ ను అభిలాషను గుర్తించి అధ్యాపకులు కళాశాలలో పూర్తి సహకారం అందిస్తారు అని అన్నారు.తాను కళాశాల లో చదువుకున్నప్పటి రోజులను జ్ఞాపకం చేసుకున్నారు. విద్యార్థినులు క్రమం తప్పకుండా పుస్తక పఠనం చేయాలని నిరంతరం ఒక లక్ష్యాన్ని పెట్టుకుని చదవాలి అని హితవుపలికారు.కళాశాల ప్రిన్సిపాల్ డా. సిస్టర్ రేఖ,కరస్పాండెంట్ డా.సిస్టర్ లేన క్వాడ్రస్ , డిగ్రీ వైస్ ప్రిన్సిపాల్,ఉషా కుమారి,స్పోర్ట్స్ కోచ్ రాజ,వ్యాయామ అధ్యాపకురాలు సునీత,పద్మజ మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.వివిధ పోటీలలో ప్రథమ స్థానం లో నిలిచిన విద్యార్థినులకు ముఖ్య అతిథులు అనూహ్య మరియు వినాయక ప్రసాద్ చేతులమీదుగా మెడల్స్ ను అందచేశారు.

## వినయ, విజయ భూషణుడు చిరంజీవి: డాక్టర్ చినమిల్లి



నరసాపురం, జనవరి 27 (ప్రజాపాలన ప్రతినిధి) :స్థానిక వై.ఎన్. కళాశాల పూర్వ విద్యార్థి, కొణిదల శివ శంకర వరప్రసాద్ గా తెలుగు చిత్రపరిశ్రమలో ప్రవేశించి ప్రతిభ, స్వయంకృషితో ఉత్తమ నటుడుగా, మెగాస్టార్ గా ఎన్నోవిజయాలను సాధించి అత్యున్నత శిఖరాలు అధిరోహించమే కాకుండా సమాజానికి ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించటం ద్వారా గతంలో పద్మభూషణ్ పురస్కారాన్ని పొంది వై.ఎన్ కళాశాల పూర్వ విద్యార్ధిగా కళాశాల కీర్తి ప్రతిష్టలను ఇనుమడింపజేసి నేడు భారతదేశ రెండవ అత్యున్నత పౌరపురస్కారం పద్మ విభూషణ్ అవార్డును అందుకోబోతున్న అందుకోబోతున్న మెగాస్టార్ చిరంజీవికి వై.ఎన్.కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండంట్ డాక్టర్ చినమిల్లి సత్యనారాయణరావు, పాలకవర్గ సభ్యులు, ప్రిన్సిపాల్, డీన్, టీచింగ్ మరియు నాన్-టీచింగ్ సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ చినిమిల్లి సత్యనారాయణ రావు మాట్లాడుతూ మెగాస్టార్ చిరంజీవి వై.ఎన్ కళాశాల విద్యార్థిగా ఉన్న రోజులలోనే ఢిల్లీలో నిర్వహించిన రిపబ్లిక్ డే పెరేడ్ లో పాల్గొన్నారని కళాశాలలో జరిగే సాంస్కృతిక కార్యక్రమాలలో అనేక ప్రదర్శనలలో తన నటనతో ఆకట్టుకోవడమే కాకుండా ఉత్తమ నటుడిగా కళాశాలలో గుర్తింపు పొందారని కొని యాడారు. చిరంజీవి తాను ఎంపీగా ఉన్న సమయంలో కళాశాలకు ఇచ్చిన 50 లక్షల రూపాయలు ఎంపీ లాడ్స్ నిధులతో ఆయన పేరుతో ఒక భవనాన్ని నిర్మించామని తెలిపారు. గత సంవత్సరం హైదరాబాదులో జరిగిన కళాశాల పూర్వవిద్యార్థుల సమ్మేళనంలో కళాశాల అభివృద్ధికి తన సొంత నిధులను విరాళంగా ఇస్తానని తెలిపారని అన్నారు. కళాశాలకే కాక పట్టణ పరిసర ప్రాంతాల ప్రజలకు చిరంజీవి ఎన్నో విధాలుగా సహాయం అందించారని నియోజకవర్గంలోని తీర ప్రాంత గ్రామమైన పేరుపాలెంను దత్తతతీసుకొని రూ. 6 కోట్లతో అభివృద్ధి చేసారని కోవిడ్ సమయంలో వివిధ ప్రాంతాలకు ఆక్సీజన్ సిలేండర్లు అందచేయడం ద్వారా చిరంజీవి ఎంతోమంది ప్రాణాలను కాపాడారని ఈ సందర్భంగా గుర్తుచేస్తూ మెగాస్టార్ చిరంజీవి సేవాభావాన్ని వారు కొనియాడారు. పద్మవిభూషణ్ అవార్డు చిరంజీవి స్వయంకృషికి దక్కిన గౌరవమని అటువంటి గొప్ప వ్యక్తి తమ కళాశాల పూర్వ విద్యార్థి కావడం ఎంతో గర్వకారణమని అన్నారు. వినయ భూషణుడికి, విజయ భూషణుడికి జాతీయస్థాయిలో పద్మ విభూషణ్ గౌరవం దక్కడం అత్యంత ఆనందకరమని విద్యార్థిని విద్యార్థులకు ఆయనొక మార్గదర్శి, స్ఫూర్తిదాత చిరంజీవి అని డాక్టర్ చినమిల్లి అన్నారు.

## క్రీడా స్ఫూర్తితో జయాపజయాలను సమానంగా స్వీకరించాలి: వైసిపి చీరాల నియోజకవర్గ ఇన్చార్జ్ కరణంవెంకటేష్ బాబు



చీరాల, జనవరి 27, ప్రజాపాలన : క్రీడా స్ఫూర్తితో జయాప జయాలను, సమానంగా స్వీకరించాలని, వైసిపి చీరాల నియోజకవర్గ ఇన్చార్జ్ కరణం వెంకటేష్ బాబు క్రీడాకారులకు పిలుపునిచ్చారు. చీరాల మండలం గవినివారి పాలెంలో నిర్వహిస్తున్న, రాష్ట్రస్థాయి ఓపెన్ వాలీబాల్ టోర్న మెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి, ముఖ్య అతిథిగా వైసిపి చీరాల ఇంచార్జ్ కరణం వెంకటేష్ హాజరై, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వ హించి, పోటీలను ప్రారంభించారు. క్రీడాకారులను పరిచయం చేసుకుని, వారిని ప్రోత్సహించారు.పోటీలను ప్రారంభించిన అనంతరం, కొద్ది సేపు క్రీడాపోటీలను ఎంతో ఆసక్తిగా, వైసిపి నేతలతో కలిసి తిలకించారు. తొలుత వైసిపి నాయకులు,కార్యకర్తలు ఇంచార్జ్ వెంకటేష్ పై పూల వర్షం కురిపిస్తూ, అత్యంత ఘనంగా స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ అర్బన్ ఫైనాన్స్ డైరెక్టర్ గవిని శ్రీనివాసరావు, గవిని సాంబయ్య, గవిని కోటి, గవిని ప్రసాద్, గవిని రామకృష్ణ, కీర్తి వెంకట్రావు, దబ్బకూటి సుబ్బయ్య, యూత్ లీడర్ చీదరబోయిన శ్రీను, తదిత రులు పాల్గొన్నారు.

## వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బియ్యంబస్తాల పంపిణీ



చీరాల, జనవరి 27, ప్రజాపాలన : చీరాల ఎన్.ఆర్.అండ్ పి.ఎం.హైస్కూల్ చీరాల వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, అసోసియేషన్ నిరం తరం నిర్వహిస్తున్న, సేవా కార్యక్రమాలలో భాగంగా, వాకింగ్ సభ్యులు గుర్రం మోహనరావు పెళ్ళి రోజు సందర్భంగా, గుర్రం మోహనరావు ఆర్థిక సహకారంతో, కోటయ్య అనాధ వృద్ధాశ్రమానికి ఒక బియ్యం బస్తా, రామస్తంభం నిత్యాన్నదాన కార్యక్రమంలో, పేదలకు అన్నదానం చేయుటకు ఒక బస్తా బియ్యం అందజేశారు. మోహనరావుకి వాకర్స్, రోటరీ వారు అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు.కార్యక్రమం లో అసోసియేషన్ అధ్యక్షులు పోలుదాసు రామకృష్ణ, చారుగుళ్ల గురు ప్రసాద్, అమరా వీరాంజనేయులు, మధుసూదనరావు, శీరాం రమేష్, గుర్రం రాఘవరావు, షేక్ దరియా సాహెబ్, చెంగలరాయుడు, రవి, శ్రీకృష్ణప్రసాద్, సుభాషిణి, రవి చంద్ర, జి.వై.ప్రసాద్, కృష్ణమూర్తి, శివాం జనేయప్రసాద్, మామిడాల శ్రీనివాసరావు, బదరీనాథ్ వాకింగ్ సభ్యులు పాల్గొన్నారు.

## జీరోబ్యాలన్స్‌తో అకౌంట్ ప్రారంభించడం అభినందనీయం: హెచ్.ఎం.భవనం బద్రి రెడ్డి



వేటపాలెం, జనవరి 27, ప్రజాపాలన : విద్యార్థులకు జీరోబ్యాలన్స్‌తో అకౌంట్ ప్రారంభించడం అభినందనీయమని,విద్యార్థులు పొదుపు నేర్చు కోవాలనే సదుద్దేశంతో, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, వేటపాలెం, చిన్న బజార్ బ్రాంచ్ మేనేజర్ విజయ కుమార్ అందించిన సహకారం మ రువలేమని, వేటపాలెం మండలం అక్కాయిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్.ఎం.భవనం బద్రిరెడ్డి అన్నారు. బ్యాంక్ మేనేజర్ విజ య్ కుమార్, వారి సిబ్బందితో పాల్గొని, ప్రధానోపాధ్యాయులు భవనం బద్రిరెడ్డి అధ్యక్షతన, 90మంది రెగ్యులర్ విద్యార్థులకు,"జీరో" బ్యాలన్స్ తో ప్రారంభించిన, అకౌంట్ పాస్ పుస్తకాలను అందజేశారు.పాఠశాలయందు జరిగిన కార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్ విజయ్‌కుమార్ మాట్లా డుతూ, అందరు చిన్నతనం నుండే పొదుపుచేయడం, బ్యాంకు లావాదేవీల నిర్వహణ అలవాటు చేసుకోవాలన్నారు. ప్రధానోపాధ్యాయులు భవ నం బద్రిరెడ్డి మాట్లాడుతూ, బ్యాంకు వారు జీరోబ్యాలన్స్‌తో అకౌంట్ ప్రారంభించడం,అద్భుతమైన అవకాశమని, దానిని అందరికి అందించా లనే ఉద్దేశ్యంతో, బ్యాంకు వారు బాగా సహకరించి, అద్భుతమైన పని తీరుతో త్వరితగతిన అందించారని ప్రశంసించారు. సహకారం అందిం చిన ఉపాధ్యాయులను అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, జయరావు, శ్రీనివాసరెడ్డి, అనూరాధ, అంజమ్మ, బాల సుబ్రమణ్యం, కమురున్నిసా బేగం, బ్యాంకు సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## పేదవాడి ఆకలి తీర్చడమే మా లక్ష్యం

బాపట్ల జిల్లా ప్రజపాలన జనవరి 27 వేగేశన నరేంద్ర వర్మ బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ స్వర్గీయ నందమూరి తారకరామారావు శత జయంతి సందర్భంగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు పేద ప్రజల ఆకలి తీర్చాలన్న సంకల్పంతో బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ



కార్యాలయం వద్ద తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జ్ వేగేశన నరేంద్ర వర్మ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ నందు నేడు 445 వ రోజున బాపట్లకు చెందిన తోట రాగ స్వాతి 17వ వర్ధంతి సందర్భంగా నంచారయ్య కుటుంబ సభ్యుల సహకారంతో దాదాపు 340 మంది పేదలకు అన్న వితరణ చేయడం జరిగింది. పేదల ఆకలి తీర్చే ఇంత మంచి కార్యక్రమంలో భాగస్వామ్యులు అయ్యి తమ సహకారాన్ని అందించిన దాతలకు నరేంద్ర వర్మధన్యవాదాలు తెలియజేశారు..

## ఎలక్ట్రిషన్ డే" వేడుకల్లోఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్ వేమా సురేష్



కంచికచర్ల జనవరి 27 ప్రజా పాలన ప్రతినిధి పట్ట ణం లోని ప్రైవేట్ ఎలక్ట్రిషియన్స్ అసోసియేషన్ కార్యాలయం వద్ద కంచికచర్ల మరియు వీరులపాడు మండ లాల ప్రైవేట్ ఎలక్ట్రికల్ వర్కర్స్ యూనియన్ అసో సియేషన్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన ఎల క్ట్రిషన్ డే వేడుకల్లో శాసనమండలి సభ్యులు డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొ న్నారు ముందుగా థామస్ ఆల్వా ఎడిసన్ చిత్రపటా నికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంత రం ఎలక్ట్రిషియన్స్ యూనియన్ జెండాను ఎగుర వే శారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్య మంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం కార్మికు లకు అండగా నిలుస్తుందని తెలిపారు. కార్మికుల సం క్షేమానికి, అభివృద్ధికి పలు సంక్షేమ పథకాలను రూ పొందించి, అమలు చేస్తున్నట్లు చెప్పారు. ప్రైవేటు ఎ లక్ట్రీషియన్ల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లి పరిష్కరించేలా కృషి చేస్తానన్నారు. అనంతరం ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ ని ఎల క్ట్రిషియన్స్ యూనియన్ సభ్యులు శాలువాతో సత్క రించారు ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు

## దద్దమ్మలు ఎవరో ప్రజలందరికీ తెలుసు: మాజీ ఎమ్మె ల్యే శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య




జగ్గయ్యపేట జనవరి 27 ప్రజా పాలన ప్రతినిధి ప ట్ట ణంలో మాజీ ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య నివాసంలో ప్రెస్ మీట్ ను ఏర్పాటు చేశారు ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూశుక్రవారం సామినేని ఉ దయభాను ప్రెస్మీట్ పెట్టి దద్దమ్మలు అని మాట్లాడా డు. ఎవరు దద్దమ్మలో ప్రజలందరికీ తెలుసునని అ యన అన్నారురాజకీయాలను స్పోర్టివ్ గా తీసుకొని వెళ్ళాలి కానీ ప్రెస్టేషన్ కి వెళ్లి ఆరోగ్యం పాడుచేసుకో మాకని హితవు పలికారుఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మేక వెంకటేశ్వర్లు, షేక్ సత్తార్, షేక్ సయ్యద్ అన్వర్, షేక్ మదార్ సాహెబ్, షేక్ అస్లాం, షేక్ ఇంతియాజ్, షేక్ ఫయాజ్ పితాని శ్రీనాథ్, షేక్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ పోలీస్ అధికారిగా అవార్డు అందుకున్న సిఐ కనకారావు



గన్నవరం జనవరి 27 ప్రజా పాలన ప్రతినిధి: రిపబ్లిక్ డే వేడుకలను పురస్కరించుకొని ప్రతి సంవత్సరం ప్రభుత్వ అధికారులను సన్మానించడం జరుగుతుంది వివిధ శాఖలలో ఉత్తమ సేవలు అందించిన అధికారు లకు ప్రశంసా పతాలు ఇచ్చి గౌరవిస్తుంది 2024వ సం వత్సర గణతంత్ర దినోత్సవ వేడుకలలో పోలీస్ విభా గంలో ఉత్తమ సిఐగా విశిష్ట సేవలు ప్రజలకు అందిం చిన సిఐ కనకారావుకు ఈ అవకాశం దక్కింది కావున ఈ రిపబ్లిక్ వేడుకలలో కృష్ణాజిల్లా కలెక్టర్ రాజబాబు ఎస్పీ పి జాషువా చేతుల మీదుగా ఉత్తమ పోలీస్ అ ధికారిగా అవార్డు గన్నవరం సీఐ కనకారావు అందు కున్నారు

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

**సంపాదకీయం**

**ఆదివారం 28, జనవరి 2024**

# కళాస్రష్ట కొండపల్లి శతజయంతి

ప్రసిద్ధ చిత్రకారులు, స్వాతంత్ర్య సమరయోధులు, నిజాం వ్యతిరేక పోరాట కారులు కొండపల్లి శేషగిరిరావు జయంతి. జయంతి మాత్రమే కాదు, శత జయంతి సందర్భం. వారి కళను, సేవలను ఏడాదిపాటు ప్రభుత్వం ఘనంగా స్మరించుకోవలసిన ఉత్సవ వేళా శుభసందర్భం. ఈ తరుణంలో వారిని ఆత్మీయంగా యాది చేసుకోవడం, ప్రభుత్వానికి చిరు సూచన చేయడం అంటే అది నూతన ప్రభుత్వానికి కూడా వన్నె తేగల సదవకాశమే. భారతీయ పురాణేతిహాసాల పాత్రలెన్నిటినో తన కుంచెతో అపూర్వంగా మనకు అందించిన కొండపల్లి శేషగిరిరావు తన ఒడిలో ల్యాప్?టాప్ పెట్టుకుని చిరునవ్వులు చిందించే ఈ చిత్రం తీసిన అదృష్టం నాది. ఇది వారిలోని సంప్రదాయతఆధునికతల మేలు కలయికలను రూపుకడుతుంది. అది వారి ప్రత్యేకతను, ప్రయోగాత్మను సైతం వెల్లడి చేసే మంచి జ్ఞాపకం. కాలం గడిచే కొద్దీ వన్నె తేలేది కళా వ్యక్తిత్వమే. బహుముఖ ప్రజ్ఞాశాలి అయిన వారిని వందేళ్ళ సందర్భంగా అక్షరాలా స్మరించుకోవడం తెలంగాణకు మాత్రమే కాదు, తెలుగు ప్రజలకూ గర్వకారణమే. ఓరుగల్లులో జన్మించిన కొండపల్లి విద్యార్థిగా వారాల అబ్బాయి. మెహిది నవాజ్ జంగ్ ప్రోత్సాహంతో శాంతినికేతన్‌లో చదువుకున్న చిత్రకళా విద్యార్థి. తర్వాత చిత్రకళా ఉపాధ్యాయులు. జేఎన్‌టియూ చిత్రకళా విభాగంలో వైస్ ప్రిన్సిపాల్‌గా పనిచేశారు. పూర్తికాలం చిత్రకారుడిగా జీవితకాలమూ కృషి చేశారు. చిత్రకారులుగా రామాయణ మహాభారతాల వంటి కావ్యాల నుంచి ఎన్నో పాత్రలను తీసుకుని జీవం పోశారు. వారి చిత్రాలలో శకుంతల, దమయంతి వంటి పురాణ పాత్రల రమణీయత చూడవలసిందే తప్ప చెప్పదగినది కాదు. కొలనులో లచ్చి మొదలు విశ్వామిత్రుడు దాకా వారు చూడనిది లేదు, చిత్రించని శైలి లేదు. వరూధినీ ప్రవరాఖ్యుడు మొదలు రాణి రుద్రమ, గణపతి దేవుడు, అన్నమయ్య, త్యాగయ్య వంటి వాగ్గేయకారులు మొదలు శాతవాహనులు, విష్ణుకుండినులు, పల్నాటి బ్రహ్మనాయుడు వంటి చారిత్రక వ్యక్తుల దాకా, రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ నుంచి మొన్నటి మన తెలుగుతల్లి వరకూ వారి చేతుల్లో జీవం పోసుకున్నవే అన్న గ్రహింపు సహృదయులకు ఉన్నదే. దేశంలో శిల్పకళకు పేరొందిన ఎన్నిటినో, ముఖ్యంగా మన దక్కనీ రాళ్ళను రప్పలనూ, అజంతా ఎల్లోరా రామప్ప రాచకొండలను వారు ఎంత గొప్పగా చిత్రించి పదిలం చేశారో చెప్పనవసరం లేదు. కాలుకు బలపం కట్టుకుని చేర్యాల వెళ్లి కాకిపడగల చిత్రకళను లోకానికి చాటి చెప్పినదీ వీరే కదా. కాకతీయ శిల్పకళను రేఖల్లో నిక్షిప్తం చేసి భావితరాలకు అందించిన తీరు కళాకారులకూ నిరంతర స్ఫూర్తి. కొండపల్లి అందించిన కళా నిధినిక్షేపాల్లో 'సురేఖ' గ్రంథం కాకతీయ శిల్పకళకు మకుటాయమానమైన రేఖల పొదుగు. తెలంగాణాలో ముగ్గురు చిత్రకారుల గురించి మొదట ప్రస్తావించదలిస్తే, ముగ్గురూ మూడు పండుగలకు ప్రతీకలు. వినాయక చవితి అంటే దివంగత పి.టి.రెడ్డిని తలచుకోవాలి. వారి గణేషుడి చిత్ర రాజాలు ఇప్పటికీ అద్వితీయం. వీరు కొండపల్లి కన్నా వయసులో పెద్దలు. ఇక, బతుకమ్మ అంటే కాపు రాజయ్య. వీరు కొండపల్లి తర్వాతి వయస్కులు. ఈ ఏడు కొండపల్లి శత జయంతి అయితే, వచ్చే ఏడూ రాజయ్య గారిది. ఇక, దసరా అంటే కొండపల్లి శేషగిరిరావునే చెప్పాలి. అవును మరి. కొండపల్లి గారు పోతన భాగవతాన్ని పదహారుసార్లు చదివి అందంగా ప్రశాంతంగా భక్తిభావం పొలికేల చిత్రించిన మాదిరే, అంతకన్నా గొప్ప ఏకాగ్రతతో పూర్ణదీక్షతో నవరాత్రుల సందర్భంగా ఉండేవారు. తన పౌరాణిక అధ్యయనం నుంచి, లోతైన తాత్త్వికత నుంచి, అంతకుమించి గొప్ప ధ్యానంతో తన మనోనేత్రంతో దుర్గామాతలను వీక్షించి, తొమ్మిది రోజులలో ఒక చిత్రాన్ని ఒక్కో ఏడు ఒక చిత్రాన్ని పూర్తి చేసి, అలా ఆ విశ్వ మాతలను ఆరాధించిన వైనం ఒక తపస్సు. చిత్రకళలో దుర్గామాతను వారివలే కొలిచి, పునీతులు అయిన భారతీయ చిత్రకారులు మరొకరు ఉండరనే అనుకుంటాను. ఒక్క మాటలో చెప్పాలంటే, చిత్రకళలో వారు కాకిని చిత్రించారు, కావ్య నాయకులనూ చిత్రించారు, దేవీ దేవతలను చిత్రించారు. అనేక విలువైన రచనలూ చేశారు. శిల్పకళ, కుడ్యకళ, అలంకార కళ గురించి లోతైన వ్యాసాలు రాశారు. స్త్రీల చిత్రలిపి గురించి కూడా పరిశోధన గావించారు. తెలంగాణ సోయితో ఆయన చేసిన రచనలు 'చిత్రకళా రమణీయము' గ్రంథంగా వచ్చింది. అది పండిత పామరులనూ నిత్య విద్యార్థులను చేయగల దిక్సూచి. ఇలా పరిపరి విధాలా కొండపల్లి జీవిత పర్యంతం కృషిచేస్తూ తెలంగాణకు విలువైన మేధో ఆస్తిపాస్తులను వదిలి వెళ్లారు. కానీ, వారు సృజించిన అనేక చిత్రకళా ఖండాలను చూడాలంటే ఒక శాశ్వత మ్యూజియం ఇప్పటికీ లేదు. వారి రచనలు విస్తృతంగా ప్రజల్లోకి చేరలేదు కూడా. నూతన తరానికి వారి పట్ల లోతైన అవగాహన లేదంటే అతిశయోక్తి కాదు. ఆ దిశలో గత ప్రభుత్వం కూడా ఎలాంటి చొరవ తీసుకోలేదు. ఇప్పటికైనా ఈ ముగ్గురి కళాకారులనే కాదు, మిగతా వారిని సమున్నతంగా గుర్తించుకునే దిశలో ప్రభుత్వం ఈ ఉత్సవ వేళలోనైనా పూనుకోవాలి. సాహిత్య రంగంలో గత ప్రభుత్వం కాళోజీ, దాశరథి వంటి వైతాళికులను గుర్తు చేసుకుంటూ వారి పేరిట ఒక విశిష్ట పురస్కారాన్ని ఏర్పాటు చేసింది. కానీ తెలంగాణ గర్వించదగ్గ చిత్రకారుల స్ఫూర్తిని నాటి ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేసింది. ఇప్పటి ప్రభుత్వమైనా ఉద్దండులైన కళాకారులను గుర్తు చేసుకోవడం తెలంగాణ పునరుజ్జీవనానికి అత్యవసరం. కొండగుర్తు వంటి కొండపల్లి శేషగిరిరావు స్మృతిలో ప్రభుత్వం ఏ చిన్న పని చేసినా విస్మృత కళా రంగానికి అదొక ఒరవడి అవుతుంది. నాందీ ప్రస్తావనగా గుర్తించబడుతుంది. మహోన్నత కళాకారుడిగా, విశిష్ట రచయితగా, విస్తృత పరిశోధకుడిగా కొండపల్లి సేవలను గుర్తుచేసుకోవడం, వారి కళా ఖండాలను పరిరక్షించడం, చిత్రకళా ప్రదర్శనలు నిర్వహించడం, రచనలను గ్రంథాలుగా అచ్చువేయడం, వారి పేరిట గొప్ప పురస్కారం ఏర్పాటు చేయడం, ఒక కళా పీఠాన్ని ఏర్పాటు చేసి స్మారక ప్రసంగాన్ని ప్రారంభించడం ఇటువంటివన్నీ వారి కోసం కాదు, మనల్ని మనం గౌరవించుకోవడానికే. మన వైభవాన్ని మనం చాటుకోవడానికే. చిత్రకారులుగా ప్రారంభమై నేడు ముఖ్యమంత్రి స్థానంలో కొలువు తీరిన రేవంత్ రెడ్డి గారికి ఈ మాట చేరుతుందనే భావిద్దాం. అంతేకాదు, ప్రభుత్వం ఒక సాంస్కృతిక విధానాన్ని ఏర్పాటు చేసుకుని, సలహాదారులను పెట్టుకునే దశలో ఈ వ్యాసం ఒక చిరు ఆలోచన కలిగించినా మంచిదని రాయడం.

**సామాజిక దృక్పథంతో మీరు రాసే రచనలు**
editor. prajapalana@gmail.com
**మెయిల్ కు పంపించినచో ప్రజా పాలన**
**దినపత్రికలో ప్రచురించబడును**

# అంగన్‌వాడీల పోరాట ఘనవిజయం

అంగన్‌వాడీలు గత రెండేళ్ళల్లో హర్యానా, ఢిల్లీ, బీహార్, కర్ణాటక వంటి రాష్ట్రాల్లో మంచి పోరాటాలను నడిపారు. ఆంధ్రప్రదేశ్‌లో ఎస్మా ప్రయోగించినా ఎదిరించి విజయం సాధించేవరకు పోరాడారు. దేశవ్యాప్తంగా జరిగిన అంగన్‌వాడీల సమ్మెలన్నింటిలో ఆంధ్రప్రదేశ్‌లో మెరుగైన ఒప్పందం సాధించింది. ఆంధ్రప్రదేశ్‌లో ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఎన్‌జిఓలకు పిఆర్‌సిలో కోత వేసింది. విద్యుత్ ఉద్యోగులను దగా చేసింది. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు పాత పెన్షన్ అమలు చేస్తామన్న మాట తప్పింది. ఇటువంటి పరిస్థితుల్లో అంగన్‌వాడీలు సాధించుకున్న విజయం సాపేక్షంగా మెరుగైనది. అంగన్‌వాడీ పోరాట అనుభవాలను యావత్తు కార్మికవర్గం ఆదర్శంగా తీసుకుందాం. గడిచిన డిసెంబరు 12 నుండి 42 రోజుల పాటు రాష్ట్ర వ్యాప్తంగా అంగన్‌వాడీలు చేసిన నిరవధిక సమ్మె పోరాటం చారిత్రాత్మక విజయం సాధించింది. లక్షా 5 వేల మంది అంగన్‌వాడీ వర్కర్లు, ఆయాలు, మినీ వర్కర్లు రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాన్ని నడిపారు. దశలవారీగా రోజు రోజుకు పోరాటాన్ని ఉధృతం చేసి రాష్ట్ర బంద్ పిలుపునకు కూడా సిద్ధమయ్యారు. 24 గంటల దీక్షలు చేశారు. నాయకత్వం నిరవధిక దీక్షలకు దిగింది. ఈ విధంగా అన్ని రకాల పోరాటాలను ప్రభుత్వానికి రుచి చూపారు. ఎన్ని రోజులైనా పోరాటం సాగించాలని నిర్ణయించారు. సమస్యలు పరిష్కరించేవరకూ 'తగ్గేదే లేదని' ప్రభుత్వాన్ని పదేపదే హెచ్చరించారు. అంగన్‌వాడీల అకుంఠిత దీక్ష, పట్టుదల ఈ పోరాట విజయానికి కీలకం. పైగా లబ్ధిదారుల, ప్రజల మద్దతు విస్తృతంగా లభించింది. ఇదే కాలంలో రాష్ట్రంలో మున్సిపల్ కార్మికులు 12 రోజులపాటు సమరశీల పోరాటం నడిపారు. వారి పట్టుదలకు రాష్ట్ర ప్రభుత్వం దిగివచ్చి ఒప్పందం చేసింది. అంతేగాక, ఎస్ఎస్ఎ కార్మికులు ఈ కాలంలో జరిపిన సమరశీల పోరాట ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వం దిగివచ్చి వారితో ఒప్పందం చేయవలసి వచ్చింది. పోరాటాలే సమస్యల పరిష్కారానికి మార్గమని మరోమారు నిరూపితమైంది. జనవరి 22 ఒప్పందం జరిగే రోజు వరకూ పోలీసుల జోక్యం లేకుండా జాగ్రత్త పడ్డారు. పోలీసులు రంగ ప్రవేశం చేస్తే అంగన్ వాడీలు మరింతగా తిరగబడతారని ప్రభుత్వానికి తెలుసు. జగనన్నకు కోటి సంతకాలు సమర్పించడాన్ని పోలీసులు అడ్డుకోవడంతో ఉద్యమం తారాస్థాయికి చేరింది. ప్రభుత్వం దిగి వచ్చింది. అన్ని క్రమశిక్షణా చర్యలూ ఆగిపోయాయి. షోకాజ్‌లు, టెర్మినేషన్లు ఎందుకూ పనికి రాకుండా పోయాయి. కార్మికులు నూరు శాతం డ్యూటీలో చేరారు. డిమాండ్లు సాధించారు. పోలీస్ కేసులు ఎత్తివేస్తామని కూడా ప్రభుత్వం హామీ ఇచ్చింది. మైలవరంలో పోలీసు కేసుల్లో వున్న అంగన్‌వాడీలతో సహా రాష్ట్రమంతటా అంగన్‌వాడీలు డ్యూటీలో చేరారు. దేశంలో అన్ని రాష్ట్రాల్లో జరిగిన అంగన్‌వాడీల పోరాటాల కంటే ఆంధ్రప్రదేశ్‌లో మెరుగైన విజయం సాధించారని అఖిల భారత అంగన్‌వాడీ నాయకులు ఎ.ఆర్.సింధు కొనియాడారు. అంగన్‌వాడీలు ఎన్ని రోజులు పోరాడతారో చూద్దామని ఆరు సార్లు చర్చలు జరుపుతూ జాప్యం చేసే ఎత్తుగడ చేపట్టింది రాష్ట్ర ప్రభుత్వం. ఎ.పి



అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఇచ్చిన ప్రతి పిలుపునకు కార్మికులు స్పందించారు. కార్మికుల్లో 90 శాతం బలం వున్న సిఐటియు ఇతర ఎఐటియుసి, ఐఎఫ్‌టియు యూనియన్‌లను ఐక్య కార్యచరణతో కలుపుకున్నారు. విజయం సాధించేవరకూ ఎన్ని రోజులైనా పోరాడతామని రుజువు చేశారు. ఆదర్శప్రాయమైన ఈ పోరాటాన్ని అభినందించాలి. అంగన్‌వాడీలు ప్రతి రోజూ చార్జీలు పెట్టుకొని మారుమూల గ్రామాల నుండి వచ్చి సమ్మె శిబిరంలో కూర్చొన్నారు. కొంత మంది కార్మికుల ఇళ్ళల్లో భర్తలు కొట్టినా తిరగబడి సమ్మెల్లో పాల్గొన్నారు. ప్రతి ప్రాజెక్టులో తమ సొంత డబ్బులు పెట్టుకొని శిబిరాలు నడుపుకున్నారు. బయట రాజకీయ నాయకులు పోరాటానికి డబ్బులు ఇస్తామన్నా తిరస్కరించారు. **కార్మికులు ఏం సాధించారు**: సమ్మె ప్రారంభించినప్పటి నుంచి రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీలకు 'డబ్బులు పెంచం' అని జనవరి 22 వరకూ ఒకే మొండి వైఖరి తీసుకున్నది. పోరాట ఫలితంగా మెరుగైన వేతనాన్ని యూనియన్‌లతో చర్చించి 2024 జులై నుంచి అమలు జరుపుతామని జనవరి 22వ తేదీ రాత్రి జరిగిన చర్చల్లో అంగీకరించడం ఈ పోరాట విజయంలో కీలకం. లక్ష మంది అంగన్ వాడీలకు జీతాలు పెంచితే మరో 2 లక్షల మంది స్కీమ్ కార్మికులకు పెంచవలసి వస్తుందని ప్రభుత్వ వాదన. వేతనాల పెంపు ఒప్పందంలో అంకెలు కానరావు. కానీ ఈ ఒప్పందం వలన ఏ ప్రభుత్వం అధికారంలో వున్నా యూనియన్లతో తప్పక చర్చించి 2024 జులై నుండి వేతనాలు పెంచాలి. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం రిటైర్‌మెంట్ అయిన తరువాత వర్కర్‌కు ఇచ్చే గ్రాట్యుటీ తక్షణం రూ. 1.20 లక్షలు (తెలంగాణలో లక్ష), ఆయాకు రూ. 60 వేలు (తెలంగాణలో 50 వేలు) ఇవ్వడానికి ప్రభుత్వం అంగీకరించింది. రాష్ట్ర ప్రభుత్వం గ్రాట్యుటీ చెల్లించడానికి అనుకూలంగా కేంద్ర ప్రభుత్వానికి సిఫార్స్ చేస్తారు. కేంద్ర ప్రభుత్వ ఆమోదంతో చట్ట ప్రకారం మిగిలిన సుమారు రూ.50 వేలు కూడా పెంచుతామని అంగీకరించారు. రాష్ట్రంలో 5,600 మినీ అంగనవాడీ కేంద్రాలు ఉన్నాయి. మినీ అంగన్‌వాడీలను 'మెయిన్ అంగన్‌వాడీ కేంద్రాలు'గా మార్చడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రెండూ అంగీకరించాయి. ఇది 30 సంవత్సరాల డిమాండ్. జనాభా పెరిగినా మినీ సెంటర్లను ఇప్పటి వరకూ మార్చలేదు. ఇప్పుడు మినీ వర్కర్లుగా వున్న వారందరూ వర్కర్లుగా మారతారు. వారి జీతం నెలకు రూ.7 వేల నుండి నేరుగా రూ.11,500కు పెరుగుతుంది. జులై నుండి పెరిగే జీతం కూడా వారికి అదనంగా వస్తుంది. సుమారు 5 వేల మంది కొత్త వారికి ఆయాలుగా ఉద్యోగాలు వస్తాయి. ఇది మంచి విజయం. అంగన్‌వాడీ వర్కర్లు, ఆయాలు, మినీ వర్కర్లందరికీ రిటైర్‌మెంట్ వయస్సు 60 నుంచి 62 సంవత్సరాలుగా మారుతుంది. అంగన్‌వాడీలందరికీ 2 సంవత్సరాలు అదనంగా పని చేసే హక్కు లభించడం తోపాటు జీతాలు పెరగడంవలన వారి జీవితాలు మెరుగవుతాయి. ప్రభుత్వ ఇతర విభాగాలలో పని చేసే ఉద్యోగులు కూడా రిటైర్‌మెంట్ వయస్సు పెంచాలన్న ఏకైక డిమాండ్‌తో పోరాడుతున్నారు. వారు సాధించలేనిది అంగన్‌వాడీలు పోరాటం వలన సాధించుకున్నారు. అంగన్‌వాడీ హెల్పర్ల ప్రమోషన్ వయస్సు 45 నుండి 55 సంవత్సరాలకు పెంచడానికి ప్రభుత్వం జివో ఇచ్చింది. ఇప్పటి వరకూ ఆయాలకు ప్రమోషన్ వయస్సు అడ్డం వచ్చేది. ఇప్పుడు ఆ సమస్యను పరిష్కరించుకున్నారు. అంగన్‌వాడీ వర్కర్లు ప్రతి నెలా ప్రాజెక్టు మీటింగ్‌లకు వెళ్ళడానికి అయ్యే ప్రయాణ ఖర్చులు 2017 నుండి ప్రభుత్వాలు ఎగ్గొట్టాయి. ఇప్పటి నుండి చెల్లించడానికి జివో వచ్చింది. అంతేకాకుండా గతంలో లేనిది ఆయాలకు రెండు నెలలకు ఒకసారి మీటింగ్‌లకు వెళ్ళడానికి రవాణా చార్జీలు ఇవ్వడానికి కూడా ప్రభుత్వం జివో ఇచ్చింది. పాత బాకీలను చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేసింది. సర్వీస్‌లో చనిపోయిన అంగన్‌వాడీల కుటుంబ సభ్యుల్లో ఒకరికి ఉద్యోగం ఇవ్వడానికి ప్రాధాన్యత ఇవ్వబడుతుంది. సర్వీస్‌లో మరణించిన వారి కుటుంబాలకు వైఎస్ఆర్ బీమా అమలు చేస్తారు. చనిపోయిన వారి కుటుంబాలకు దహన (మట్టి) ఖర్చులు రూ. 20,000 సాధించుకున్నారు. శ్రీ గ్రేడ్-2 సూపర్‌వైజర్లుకు పరీక్షలు రాసిన వారికి పోస్టులు ఇవ్వడానికి లా సెక్షన్‌లో ఆమోదించారు. త్వరలో వారికి నోటిఫికేషన్ వస్తుంది. నాలుగు యాప్‌లు కలిపి ఒక యాప్‌గా మార్చడానికి ప్రభుత్వం అంగీకరించింది. మార్చి నెల నుండి అమల్లోకి తేవడానికి రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించింది. శ్రీ అంగన్‌వాడీ కేంద్రాలను అభివృద్ధి చేయాలనే డిమాండ్‌పై వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ మెనూ చార్జీలు, మెనూ పెంపు, గ్యాస్ తదితర సమస్యల పరిష్కారానికి కమిటీ వేశారు. కమిటీ సిఫార్సుల మేరకు అంగన్‌వాడీ కేంద్రాలను అభివృద్ధి చేయడానికి కృషి చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించింది. సమ్మె కాలపు జీతాలు చెల్లించడానికి రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించింది. సమరశీల పోరాటాలు జరిగిన చోట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మొండిగా జీతాలు చెల్లించడానికి నిరాకరిస్తున్నాయి. విశాఖ స్టీల్‌ప్లాంట్, టిటిడి కార్మికులతో సహా సమ్మె కాలంలో జీతాలు కోల్పోయినప్పటికీ కార్మికులు త్యాగం చేసి పోరాటాలు చేస్తున్నారు. అంగన్‌వాడీ కార్మికులు సమ్మె కాలపు జీతాలు సాధించడం మంచి విజయం. రాష్ట్ర ప్రభుత్వ అధికారులు ఇప్పటికే మినిట్స్ కాపీ తయారు చేశామని తెలిపారు. మంత్రుల ఆమోదం తీసుకొని యూనియన్‌లకు తర్వలో ఇస్తారు. సంపూర్ణ సన్నాహాలు చేస్తేనే విజయం సాధిస్తామని, ఎటువంటి ఆటంకాలనైనా ఎదుర్కోవడానికి సిద్ధపడాలని కార్మికులు ముందుగానే నిర్ణయించుకున్నారు. గట్టి పట్టుదలతో నిలబడ్డారు. జగన్ ప్రభుత్వం దిగి వచ్చే దాకా పోరాటం సాగించారు. లబ్ధిదారుల మద్దతు కూడగట్టడం ఈ పోరాట విజయంలో ముఖ్య ఘట్టం. అంగన్‌వాడీ సెంటర్ల తాళాలు బద్దలుకొట్టడాన్ని సెంటర్లు తెరవడాన్ని లబ్ధిదారులు అడ్డుకున్నారు. మా టీచర్ ఆయా వస్తేనే మేము సెంటర్లకు వస్తామని పిల్లలు నిలబడ్డారు. యావత్తు కార్మికవర్గం అంగన్‌వాడీల పక్షాన నిలబడింది. రాష్ట్రంలోని కార్మిక వర్గం అంగన్‌వాడీల పోరాటానికి మద్దతుగా రాష్ట్ర వ్యాప్తంగా జనవరి 9 మరియు 20న అన్ని జిల్లాల్లో రాస్తారోకోలు చేశారు. జాతీయ రహదారిపై బైటాయింపులు చేపట్టారు. నిరసనలు తెలిపారు. నిధులు వసూళ్ళు చేసి అపూర్వ మద్దతు ప్రకటించారు. ప్రభుత్వం దిగివచ్చిన తరువాత సకాలంలో పోరాటాన్ని ముగించారు. అంగన్‌వాడీలు గత రెండేళ్ళల్లో హర్యానా, ఢిల్లీ, బీహార్, కర్ణాటక వంటి రాష్ట్రాల్లో మంచి పోరాటాలను నడిపారు. ఆంధ్రప్రదేశ్‌లో ఎస్మా ప్రయోగించినా ఎదిరించి విజయం సాధించేవరకు పోరాడారు. దేశవ్యాప్తంగా జరిగిన అంగన్‌వాడీల సమ్మెలన్నింటిలో ఆంధ్రప్రదేశ్‌లో మెరుగైన ఒప్పందం సాధించింది. ఆంధ్రప్రదేశ్‌లో ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఎన్‌జిఓలకు పిఆర్‌సిలో కోత వేసింది. విద్యుత్ ఉద్యోగులను దగా చేసింది. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు పాత పెన్షన్ అమలు చేస్తామన్న మాట తప్పింది. ఇటువంటి పరిస్థితుల్లో అంగన్‌వాడీలు సాధించుకున్న విజయం సాపేక్షంగా మెరుగైనది. అంగన్‌వాడీ పోరాట అనుభవాలను యావత్తు కార్మికవర్గం ఆదర్శంగా తీసుకుందాం.

## అతడూ...నేనూ

అతడు చిద్విలాసంగా నా వైపు చూసి తలేగరేశాడు
"చూశావా, ఒక మహత్యంలా ఎలా జరిగిపోతుందో
ఉన్నాడో లేడో అన్నావు
ఇక కళ్లకు కట్టే సమాధానం దొరికినట్టే కదా?" అన్నాడు.
నేనూ నవ్వాను.
"ఇంకా అదే అంటావా?" అన్నాడు
అనుమానంగా, ఆశ్చర్యంగా.
"అవును
ఇంకా గట్టిగా అంటాను
మనుషులు ఎంత గొప్పవాళ్లో
లోకం మరింత స్పష్టంగా
తెలుసుకుంటుంది ఇప్పుడు" అన్నాను.
అతడు అయోమయంగా చూశాడు
"ఆ ఘనతంతా ఆ దేవదేవుడిదే కదా" అన్నాడు.
"కాదు, నీది !
నీలాంటి కోట్లాదిమందిది
పునాదులు తవ్విన శ్రామికులది
రాళ్లు పేర్చిన కూలీలది
ప్రణాళికలు కూర్చిన విజ్ఞానులది
రాళ్లను తవ్వి తీసిన కార్మికులది
ఎక్కడెక్కడినుంచో అక్కడికి తరలించిన
అనేకానేక మంది శ్రమ జీవులది
రాయి రాయి ఏర్చి కూర్చి నిర్మించిన
సాధారణ శ్రామిక జనావళిది
రాత్రీ పగలూ శ్రమించి చెక్కిన శిల్పులది
హంగులూ రంగులూ అద్దిన కళాకారులది
నిపుణులది, నిర్మాణకర్తలది
ఘనతంతా మనుషులది..
అందరూ అన్నీ చేయడం వల్లే
దేవదేవుడు ఇప్పుడు అక్కడున్నాడు ..
అప్పుడు చెప్పిందే ఇప్పుడూ చెబుతున్నాను
ఏదైనా మనుషులే చేస్తారు, చేయగలరు" అన్నాను.
అతడు, నా మిత్రుడే
అప్రసన్నంగా చూశాడు నా వైపు!
"ఇంత చేసిన ఘనత మాత్రం
ఖచ్చితంగా మా నాయకుడిదే కదా!" అన్నాడు గర్వంగా.
"ఘనతో కాదో చెప్పలేను కానీ,
సొంత లబ్ధి కోసం సొంతం చేస్తున్నది
ఖచ్చితంగా మీ నాయకుడే!
జనం ఉద్వేగాలను పల్లకీగా మల్చుకొని
అందులో ఊరేగాలనుకుంటున్నది
ఖచ్చితంగా మీ నాయకుడే!





పూర్తి కాని దేవళంలో
హడావిడి ప్రతిష్టాపనం
మళ్లీ అధికారం కోసమే కదా
ఈ అట్టహాస ప్రహసనం?" అంటూనే ఉన్నాను
అతడు వింటూనే విసుగ్గా వెళ్లిపోయాడు
విగ్రహంలోని దేవుడు
ఎప్పటిలాగానే అవాక్కై నించున్నాడు!

# ఎలక్ట్రీషియన్లకు అండగా ఉంటా కొవ్వలి




నరసాపురం, జనవరి 27 (ప్రజాపాలన ప్రతినిధి) : ఎలక్ట్రీషియన్స్ డే సందర్భంగా శనివారం నరసాపురం ప్రైవేటు ఎలక్ట్రీషియన్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు ఉంగరాల కృష్ణమూర్తి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో నరసాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, కొవ్వలి ఫౌండేషన్ చైర్మన్ కొవ్వలి యతిరాజ రామ్మోహన్ నాయుడు ముఖ్యఅతిథిగా పాల్గొని జెండాను ఆవిష్కరించి వారినుద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా రామ్మోహన్ నాయుడు ప్రైవేట్ ఎలక్ట్రీషియన్ల సమస్యలను తెలుసుకుని వారికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రీషియన్స్ అసోసియేషన్ గౌరవ సలహాదారు రావి రమేష్ బాబు, అధ్యక్షుడు కడిలి దొరబాబు, ఉపాధ్యక్షుడు మోటూరి సుధాకర్, కార్యదర్శి కర్రి ప్రభాకర్, ట్రెజరర్ సింగంశెట్టి బాబ్జి, జాయింట్ ట్రెజరర్ వేంద్ర నాగరాజు, ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు, పలువురు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు, మరియు కొవ్వలి రామ్మోహన్ నాయుడు ఫాలోవర్లు పాల్గొన్నారు.

# కొవ్వలి చేతుల మీదుగా సీలింగ్ ఫ్యాన్లు అందజేత



నరసాపురం, జనవరి 27 (ప్రజాపాలన ప్రతినిధి) : పట్టణంలోని రాయపేటలో కొలువైయున్న శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వరస్వామి వారి దేవాలయంలో కొవ్వలి ఫౌండేషన్ చైర్మన్ కొవ్వలి యతిరాజ రామ్మోహన్ నాయుడు మిత్రుడు బండారు విశ్వమోహన్ కుమార్, భాగ్యలక్ష్మి దంపతుల అధ్వర్యంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న యతిరాజ రామ్మోహన్ నాయుడుకు వేద పండితులు ఆశీర్వచనాలు అందించి స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా దేవాలయ ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన అన్నప్రసాద షెడ్డులో భక్తుల సౌకర్యార్థం రామ్మోహన్ నాయుడు స్ఫూర్తితో కొవ్వలి ఫౌండేషన్ ఆధ్వర్యంలో విశ్వమోహన్ కుమార్ ఆర్థిక సహకారంతో సీలింగ్ ఫ్యాన్లను యతిరాజ రామ్మోహన్ నాయుడు చేతుల మీదుగా ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కొప్పినీడి చిన గంగయ్య, దామిసెట్టి మురళీకృష్ణ, నిమ్మకాయల గోపాల రావు, సంకు భాస్కర నాయుడు, మల్లాడి మూర్తి, కోటిపల్లి కన్నబాబు, నందా రామకృష్ణ, నిమ్మకాయల బాబ్జీ, బోగిరెడ్డి ముత్యం, కుంచే ఈశ్వరరావు, చినిమిల్లి నాగు తదితరులు పాల్గొన్నారు.

# కోన రఘుపతి తన వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకున్నాడు తప్ప బాపట్ల నియోజవర్గాన్ని ఏమాత్రం అభివృద్ధి చెయ్యలేదు




బాపట్ల జిల్లా (ప్రజాపాలన ప్రతినిధి): జనవరి 27 ఈరోజు బాపట్ల నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయంలో జరిగిన పత్రిక సమావేశం లో శివన్నారాయణ మాట్లాడుతూ. అభివృద్ధికి - సంక్షేమానికి సంక్షేమానికి మౌలిక సదుపాయాలకి బాపట్ల ఎమ్మెల్యే కోన రఘుపతికి తేడా తెలుసా అని ప్రశ్నించారు. నాలుగు రోడ్లు వేసి బాపట్ల నియోజకవర్గం అభివృద్ధి చేశాను అనటం హాస్యాస్పదంగా ఉంది. నిన్న చిన్నపాటి వర్షానికి ఈ రోడ్ల మీద నీళ్లు నిలబడిన దుస్థితిని, రైల్వే స్టేషన్ రోడ్డు గాని లేదా ఎమ్మార్వో ఆఫీస్ నుండి ఫైర్ స్టేషన్ కి వచ్చే కాంక్రీట్ రోడ్ల దుస్థితి ఈ ఎమ్మెల్యే మాతో కలిసి పరిశీలించడానికి సిద్ధమా అన్నారు. బాపట్ల నియోజకవర్గం లో ఈయన చెప్పిన విధంగా చూస్తే బాపట్ల మండలం కొండుభొట్లపాలెం 20 సంవత్సరాల క్రితమే అభివృద్ధి చెందిందని, అభివృద్ధి అంటే నాలుగు రోడ్లు కాదని ఆర్థిక పరంగా, వ్యాపార పరంగా, ఉద్యోగ పరంగా అభివృద్ధి చెందడం అని, వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కనీసం ఏ ఒక్క పరిశ్రమ కూడా స్థాపించడానికి కృషి చేయలేదని ఈయన చేసిన ఎన్నికల వాగ్దానాలు ఏవి కూడా నెరవేర్చలేదని గత ప్రభుత్వాలు చేసిన అభివృద్ధి తప్ప ఇకడైన చేసింది ఏమీ లేదని, తన కుటుంబాన్ని తన పక్కన ఉన్న నాయకుల్ని అభివృద్ధి చేశాడే తప్ప బాపట్ల నియోజవర్గాని అభివృద్ధి చేసింది లేదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అప్పట్లో నియోజవర్గ అధికార ప్రతినిధి ఇమ్మడిశెట్టి మురళీకృష్ణ, కర్లపాలెం మండల అధ్యక్షుడు గొట్టిపాటి శ్రీకృష్ణ, బాపట్ల పట్టణ నాయకులు ఆరమళ్ళ సుజిత్, షేక్ కరిముల్లా, సయ్యద్ సలీం, చామర్తి కకిషోర్, శ్యామ్ కుమార్ తదితరులు ఈక్రమంలో పాల్గొన్నారు.

# ఎలక్ట్రికల్ వర్కర్స్‌కి ఏ సమస్య వచ్చినా అండగా ఉంటాం: ప్రభుత్వ విప్ సామినేని ఉదయ భాను




జగ్గయ్యపేట జనవరి 27 ప్రజా పాలన ప్రతినిధి ఎల క్ట్రిషన్ డే సందర్భంగా శనివారం స్థానిక ఆర్టీసీ డిపో వద్ద సామినేని విశ్వనాథం కార్మిక నగర్ లో పట్టణ ప్రై వేట్ ఎలక్ట్రికల్ వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కా ర్యా లయంలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ శాసనసభ్యులు సామినేని ఉ దయభానుపాల్గొన్నారు. ముందుగా థామస్ అల్వా ఎడిసన్ విగ్రహానికి పూల మాలవేసి నివాళులర్పించారుఅనంతరంజరిగినసభా కార్యక్రమంలో ఉ దయభాను మాట్లా డుతూ ఎలక్ట్రిక ల్ వర్కర్స్ యూనియన్ వారికి ఎలక్ట్రిషన్ డే సంద ర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. పట్టణంతోపాటు ని యోజకవర్గ వ్యాప్తంగా ఉన్న ఎలక్ట్రికల్ సోదరులకు ఎప్పుడు ఏ సమస్య వచ్చినా తాను ఎల్లవేళలా అండ గా ఉంటానని తెలిపారు. గతంలో ఎలక్ట్రికల్ వర్కర్స్ యూనియన్ తో పాటు పలు కార్మిక సంఘాల ప్రతిని ధులు సమావేశం అయ్యేందుకు సరైన వేదిక లేక రో డ్ల పక్కన ఖాళీ స్థలాలలో సమావేశాలు నిర్వహించు కునే వారు అని వారి సమస్యలు నా దృష్టికి రావడం తో ఆర్టీసీ డిపో ఎదురుగా 11 కార్మిక సంఘాల వారికి స్థలాలు అందజేయడంతో పాటు కార్యాలయాల ని ర్మాణానికి తమ వంతు సహాయ సహకారాలు అంది వ్వడం జరిగిందన్నారు. ఉమ్మడి జిల్లాలో ఎక్కడా లే నివిధంగా పలు కార్మిక సంఘాల వారందరికీ ఒకే చో ట యూనియన్ కార్యాలయాలు ఏర్పాటు చేయడం జగ్గయ్యపేట లోనే జరిగిందన్నారు. ఇది కార్మికు లం దరూ కూడా గుర్తుంచుకొని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండాలన్నారు.సొంత ఇల్లు లేక అద్దె ఇంట్లో ఉంటూ ఇబ్బందులు పడే ఎలక్ట్రిషన్ సోదరులు కొత్త గా జగనన్న కాలనీ నందు స్థలాల కోసం దరఖాస్తు చే సుకొని సొంత ఇంటిని నిర్మించుకోవాలని సూచించా రుఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వైఎస్ఆ ర్సిపి నాయకులు, ఎలక్ట్రికల్ యూనియన్ ప్రతిని ధు లు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావుని మర్యా దపూర్వకంగా కలిసిన రూరల్ సీఐ పి.చంద్రశేఖర్



చందర్లపాడు జనవరి 27 ప్రజా పాలన ప్రతినిధి నంది గామ రూరల్ సీఐగా పదవీ బాధ్యతలు చేపట్టిన పి చంద్రశేఖర రావు స్థానిక ఎమ్మెల్యే మొండితోక జగన్మో హన్ రావుని మర్యాదపూర్వకంగా కలిసిపుష్పగుచ్ఛం అందజేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలతో "ఫ్రెండ్లీ పోలీసింగ్ తో మెలగాలని సూచించా రుశాంతిభద్రతల విషయంలో రాజీ లేకుండా పనిచే యాలని ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని ఆదేశించారుఈ కార్యక్రమంలో ఎస్సై రామకృష్ణ, వై యస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ లు కందుల నాగేశ్వరరావు, మంచాల చంద్రశేఖర్ తదితరులు పా ల్గొన్నారు.

# ముందే ముక్కలవుతున్న ఇండియా కూటమి

ఢిల్లీ: కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీఏ కూటమి ఈసారి ఎలాగైనా గద్దె దింపాలన్న ఏకైక లక్ష్యంతో ఏర్పడిన ఇండియా కూటమి.. ఎన్నికలు రాకముందే ముక్కలుగా విడిపోతోంది. ఇప్పటికే ఆప్, తృణముల్ కాంగ్రెస్ పార్టీలు ఇండియా కూటమి నుంచి బయటికి రాగా.. తాజాగా ఆ జాబితాలో జేడీయూ కూడా చేరింది. బిహార్‌లో అధికారంలో ఉన్న ఆర్జేడీ, జేడీయూ కూటమిలో తాజాగా నెలకొన్న పరిణామాలు.. అటు బిహార్ రాజకీయాలనే కాకుండా దేశ రాజకీయాలపైనా ప్రభావం చూపుతున్నాయి. జాతీయ రాజకీయాలలో భారతీయ జనతా పార్టీని ఓడించడం, కేంద్రంలో మోడీ లేని ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం అనే సింగిల్ పాయింట్ ఎజెండాతో రూపుదిద్దుకున్న ఇండియా కూటమి కి ఆదిలోనే హంసపాదు ఎదుర వుతోంది. ఎన్నికల నోటిఫికేషన్ ఇంకా వెలువడనే లేదు. సీట్ల సర్దుబాటుకు సంబంధించిన ప్రాథమిక చర్చలు కూడా జరగలేదు. ఆ రకంగా వ్యవహారాలు ఒక కొలిక్కి రానేలేదు. అంతలోనే కూటమి ఐక్యతకు గండి పడింది. పశ్చిమబెంగాల్ నుంచి పార్లమెంటు ఎన్నికల్లో తమ పార్టీ ఒంటరిగా మాత్రమే పోటీచేయనున్నట్టుగా తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీ ప్రకటించడమే ఇందుకు నిదర్శనం. ఇం.డి.యా. కూటమిలో అత్యంత కీలక పార్టీల్లో తృణమూల్ కాంగ్రెస్ కూడా ఉంటుంది. అదే సమయంలో ఆ కూటమి అధికారంలోకి వస్తే ప్రధాని పదవిని ఆశిస్తున్న వారిలో మమతా దీదీ కూడా ముందు వరుసలోనే ఉంటారు. అయితే కూటమి ఐక్యత ను పణంగా పెట్టి అయినా.. తన సొంత పార్టీకి మెజారిటీ సీట్లు దక్కించుకునే విషయంలో మాత్రం ఆమె ఏమాత్రం రాజీపడడం లేదు. ఇండియా కూటమిలో కీలక




నేతగా ఉన్న నితీశ్ కుమార్ ఇప్పుడు ఏం చేస్తారు అన్నది తీవ్ర ఉత్కంఠ రేపుతోంది. మరోసారి బీజేపీతో చేరి.. ఇండియా కూటమికి బై బై చెబుతారనే వార్తలు వస్తున్నాయి. ఎప్పుడు ఏ కూటమితో జట్టు కడతారో.. ఎప్పుడు ఏ కూటమికి గుడ్ బై చెప్తారో చెప్పలేని నితీశ్ కుమార్ ప్రస్తుతం ఇండియా కూటమిని కాదని.. బీజేపీ వైపు మొగ్గు చూపుతున్నట్లు కనిపిస్తోంది. ఇప్పటికే అడపాదడపా నితీశ్ కుమార్ బీజేపీతో పొత్తు పెట్టుకుంటారని వార్తలు వచ్చినప్పటికీ ఆయన వాటిని ఖండించారు. అయితే ఇటీవల ఆయన చేస్తున్న వ్యాఖ్యలు, అనుసరిస్తున్న విధానాలు.. బీజేపీతో తిరిగి దోస్తీ చేసేలా ఉన్నాయనే వాదనలు వినిపిస్తున్నాయి. ఈ క్రమంలోనే ఇప్పటికే సమాజ్‌వాదీ, ఆప్, తృణముల్ కాంగ్రెస్ ఇచ్చిన షాక్ నుంచి తేరుకోని ఇండియా కూటమికి.. జేడీయూ రూపంలో మరో పెద్ద ఎదురుదెబ్బ తగిలేలా కనిపిస్తోందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అదే జరిగితే ఇండియా కూటమి భవితవ్యంపై ప్రశ్నార్థకం కానుందనే వార్తలు వస్తున్నాయి. 5 రాష్ట్రాల ఎన్నికలకు ముందు ఇండియా కూటమి పరిస్థితి బాగానే ఉన్నా ఆ తర్వాతే అసలు సమస్యలు మొదలయ్యాయి. మధ్యప్రదేశ్ ఎన్నికల్లో సమాజ్‌వాదీ అడిగిన స్థానాలను కాంగ్రెస్ పార్టీ ఇవ్వకపోవడంతో అఖిలేష్ యాదవ్.. ఇండియా కూటమికి దూరంగా ఉంటున్నారు. ఇక 5 రాష్ట్రాల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఘోర పరాభవం ఎదురైన తర్వాత.. కాంగ్రెస్ అంటే మిగితా పార్టీలు లెక్కచేయకపోవడం ప్రారంభమైంది. ఇందులో భాగంగానే ఢిల్లీలో ఆమ్ ఆద్మీ పార్టీ కాంగ్రెస్ కారణంగానే ఇండియా కూటమి నుంచి బయటికి వచ్చింది. 42 సీట్లున్న పశ్చిమ బెంగాల్ లో కాంగ్రెసు పార్టీకి కేవలం రెండు సీట్లు మాత్రమే ఇస్తాం అని ప్రకటించడం, కాంగ్రెస్ పార్టీని హేళన చేస్తూ మాట్లాడడం ఆమె వైఖరికి నిదర్శనంగా కనిపిస్తోంది. పశ్చిమ బెంగాల్ లోకి అడుగుపెట్టిన రాహుల్ న్యాయ్ యాత్రను కూడా ఆమె చులకన చేసి మాట్లాడుతున్నారు. మమతా దీదీ ఏకపక్ష పెత్తందారీ ధోరణులు ఇండియా కూటమిని దెబ్బతీసేలాగానే కనిపిస్తున్నాయి. 42 సీట్లున్న వెస్ట్ బెంగాల్ లో కాంగ్రెసు పార్టీకి కేవలం రెండే సీట్లు కేటాయిస్తామని అనడం ఆమె అహంకారానికి నిదర్శనంగా ఆ పార్టీ వ్యాఖ్యానిస్తోంది. 2014 ఎన్నికల్లో కాంగ్రెస్ నాలుగు సీట్లు గెలుచుకుంది. 2019లు వారి గెలుపు రెండు సీట్లకే పరిమితమైంది. వారి బలం ఉన్నది రెడు సీట్లే గనుక.. ఆ రెండు మాత్రమే కేటాయిస్తాం అనేది మమతా ప్రతిపాదన. అలాగని ఆమె పార్టీ మిగిలిన 40 సీట్లలో విజయం సాధించిందేమో అనుకుంటే పొరబాటే. 2014 ఎన్నికల్లో 34 సీట్లు కలిగిఉన్న తృణమూల్ బలం, 2019 ఎన్నికల్లో కేవలం 22 కు పడిపోయింది. 2014లో కేవలం 2 సీట్లు కలిగిఉన్న భారతీయ జనతా పార్టీ 2019 ఎన్నికల్లో 18 స్థానాలకు ఎగబాకింది. తమకు ప్రస్తుతానికి 22 సీట్లే ఉన్నప్పటికీ.. మొత్తం 40 కోరుకుంటూ, కాంగ్రెసుకు మాత్రం సిటింగ్ 2 సీట్లు చాలని మమతా భావించడం ఐక్యతకు గొడ్డలిపెట్టుగా మారుతోంది. ఆమె అహంకారాన్ని ధిక్కరించి.. ఒంటరిగా పోటీచేసి నెగ్గడం ఎలాగో తమకు తెలుసునని కాంగ్రెసు పార్టీ ప్రకటించింది. బహుశా వామపక్షాలతో వారి ఐక్యత అక్కడ కూడా కొనసాగవచ్చు. ఇలా కీలక కూటమి పార్టీలు విడివిడిగా పోటీచేస్తే.. బిజెపి ఖచ్చితంగా ఎడ్వాంటేజీ సొంతం చేసుకుంటుంది. లోక్‌సభ ఎన్నికల్లో తాము ఒంటరిగానే బరిలోకి దిగుతామని ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ తేల్చి చెప్పారు. ఇటీవలె తృణముల్ కాంగ్రెస్ పార్టీ కూడా.. బెంగాల్ లోక్‌సభ ఎన్నికల్లో ఒంటరిగానే పోటీ చేయాలని నిర్ణయించుకున్నట్లు ఆ రాష్ట్ర సీఎం మమతా బెనర్జీ ప్రకటన చేశారు.

నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా పనిచేయాలనుకుంటున్నారా?
మీ ఏరియాలోని ప్రజల సమస్యలకు మీ కలం ద్వారా
ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళాలనుకుంటున్నారా? ఇంకెందుకు ఆలస్యం...?
మీ ఏరియాకు మీరే రిపోర్టర్... రండి....
జాతీయ తెలుగు దినపత్రిక ప్రజాపాలన
తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా, మండలాల వారీగా విలేకరులను ఆహ్వానిస్తుంది
అర్హత : నిజాన్ని నిర్భయంగా చెప్పగలిగే సత్తా ఉండాలి
వివరాలకు ఈ క్రింది నెంబర్లలో సంప్రదించండి..:
సెల్ : 8886022523, 9000621111,9848725373

జాతీయ తెలుగు దినపత్రిక ప్రజాపాలన దినపత్రికలో
పుట్టినరోజు / ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు రూ. 500
కోర్టు నోటీసులు / పబ్లిక్/ కంపెనీస్ నోటీసులు రూ. 600
Contact : 8886022523, 9000621111, 9948725373

Serves Members Serves People Connects Members
SNEHA CLUB
Pay Back to Society... Not to criticise any one...
All the donation to SNEHACLUB are exempted fromincome tax under section 80G of income tax act, 1961
Join & Support
Let this MISSION reach to the ROOTS of the SOCIETY for extending MUTUAL HELP
WE DARE ... to achieve what we wish
WE CARE ... to support us
Contact: 7416358036

జాతీయ తెలుగు దినపత్రిక ప్రజాపాలన దినపత్రికలో
మంత్లీ అడ్వర్టైజ్‌మెంట్స్
4x5. Rs. 13,000/- p.m.
8x10. Rs. 24,000/- p.m.
12x10. Rs. 36,000/- p.m.
5 లైన్ల క్లాసిఫైడ్ యాడ్ రూ. 5000/- p.m.
Quarter Page (16x20) Ad (1st Page) Rs. 96,000/- p.m.
Contact : 8886022523, 9000621111, 9948725373

SNEHA MACS LTD
Ph : 7660027682
"THE SNEHA MUTUALLY AIDED CO-OPERATIVE THRIFT AND CREDIT SOCIETY LIMITED"
స్నేహ మ్యూచువల్ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్
మీ డిపాజిట్ 7 సం॥లకే రెట్టింపు (Double)
మీ మనవళ్ళకు మరియు మనవరాళ్ళకు చదువుకు, పెళ్ళికోసం కానుకగా
5 సం.ల ఫిక్స్‌డ్ డిపాజిట్‌పై 12% వడ్డీ
గత 20 సం॥లుగా సమాజ మార్పు కోసం కంపెనీకి వచ్చే లాభాలను పేద ప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ SOCIAL ENGINEERING చేస్తున్నాం
H.NO. NO. 6-2-19/3/12, 3rd Floor, Doulat Plaza, Lakdikapool, Hyderabad, Telangana.
Email : snehamacsltd@gmail.com

స్నేహ పెండ్లిపిలుపు
స్నేహ మ్యారేజ్ బ్యూరో
వివరాలకు :
https://snehapellipilupu.com/
9154958315

bahujan bazaar
మీరు కోరుకున్న పుస్తకాలు / ప్రొడక్ట్స్ మీ ఇంటికి వద్దకే చేర్చే ఆన్లైన్ షాపింగ్
To Order Visit : www.bahujanbazaar.in
Contact No. : 8886022523

కావలెను
స్నేహ గ్రూప్ విజయవాడ, గుంటూరు, వైజాగ్ హైదరాబాద్ నందు పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.
నెలకు రూ.15,000/- జీతం,
ట్రావెలింగ్ అలవెన్సు, ఇన్సెంటివ్ ఇవ్వబడును.
ఆసక్తి గలవారు మీ వివరాలని
ఈ క్రింది నెంబర్ కి వాట్సాప్ చేయగలరు.
7660027683, 91549 58315

# దారికొచ్చేసిన ఉద్యోగ సంఘాలు!

విజయవాడ, జనవరి 27, ప్రజాపాలన ప్రతినిధి : ఉద్యమాలు లేవు.. వార్నింగులు లేవు? సీపీఎస్ వ్యతిరేక పోరాటాలు లేవు, పిఆర్సీ డిమాండ్లు లేవు, డిఏల కోసం ధర్నాలు లేవు. ఆంధ్రప్రదేశ్‌లో నిన్న మొన్నటి వరకు చిటపటలాడిన ప్రభుత్వ ఉద్యోగుల సంఘాలన్నీ ఒక్కసారిగా సైలెంట్ అయిపోయాయి. అనూహ్యంగా వచ్చిన ఈ మార్పు అందరిని ఆశ్చర్యానికి గురి చేస్తోంది.ఏపీలో ప్రభుత్వ ఉద్యోగుల సంఘాలన్నీ దారికొచ్చేసినట్టు కనిపిస్తోంది. ప్రభుత్వం ముందు కోర్కెల చిట్టా విప్పడం లేదు. డిమాండ్ల కోసం గేట్ మీటింగులు, ధర్నాలు చేయడం లేదు. ఉద్యమ బాట పడతామనే వార్నింగులు కూడా ఇవ్వడం లేదు. ఎందుకిలా ఉద్యోగ సంఘాలు సైలెంట్ అయ్యాయనే సందేహం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.2019లో రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కొద్ది నెలలకే ఉద్యోగ సంఘాలు ఆందోళన బాట పట్టాయి. ప్రధానంగా వైసీపీ అధ్యక్షుడు ఇచ్చిన హామీ మేరకు కంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి 2004 తర్వాత ఉద్యోగాల్లో చేరిన వారికి కూడా ఓల్డ్ పెన్షన్ సౌకర్యాన్ని కల్పించాలని ఉద్యమించారు.దీంతో పాటు వేతన సవరణ, డిఏలు చెల్లింపు, పాత బకాయిలు విడుదల వంటి డిమాండ్లతో దశల వారీగా ఉద్యమించారు. ప్రభుత్వ ఉపాధ్యాయులు, రెవిన్యూ ఉద్యోగ సంఘాలు, వివిధ ప్రభుత్వ శాఖల ఉద్యోగ సంఘాలు వేర్వేరుగా, ఉమ్మడిగా రకరకాల ఉద్యమాలు చేశాయి. 2022లో చేపట్టిన చలో విజయవాడ తీవ్ర ఉద్రిక్తతకు దారి తీసింది.ప్రభుత్వ ఉద్యోగుల వేతనాల పెంపు మొదలుకుని, కోవిడ్ కాలంలో చనిపోయిన వారి కుటుంబాల్లో ఉద్యోగాలు, ఉద్యోగుల ఆరోగ్య భద్రత, ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్, ఉద్యోగులు భవిష్య నిధిలో దాచుకున్న డబ్బుల విడుదల, పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు సెటిల్మెంట్ వంటి సమస్యలపై కూడా రకరకాల పోరాటాలు చేశారు. ఉద్యోగుల సమస్యలపై పలుమార్లు ప్రభుత్వం



కూడా చర్చలు జరిపింది. సీపీఎస్ రద్దు కాస్త గ్యారంటీ పెన్షన్ స్కీమ్ ప్రతిపాదనతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది.ప్రభుత్వ ఉద్యోగ సంఘాలన్నీ గత ఆరేడు నెలలుగా తమ ఆందోళనలు పూర్తిగా పక్కన పెట్టేశాయి. ఎవరు రోడ్డెక్కి ధర్నాలు, ఆందోళనలు చేయడం లేదు. ఎవరి పని వారు చేసుకుంటున్నారు. ఉద్యోగుల్లో ఆకస్మికంగా వచ్చిన మార్పు వెనుక కారణాలు ఏమిటని ఆరా తీస్తే ఆశ్చర్యకరమైన విషయాలు చెబుతున్నారు.గతంలో ప్రభుత్వాల మీద ఒత్తిడి చేసి ఉద్యోగుల సంఘాలు తమ డిమాండ్లను నెగ్గించుకునేవి. భారీగా డిమాండ్లను పెట్టి అందులో మూడో వంతైనా దక్కించుకునేవి. వేతన సవరణ మొదలుకుని ఇతర డిమాండ్ల విషయంలో ఇదే రకమైన వ్యూహాన్ని అమలు చేసేవిగత నాలుగున్నరేళ్లలో ఉద్యోగుల సంఘాలు చేసిన ఏ పోరాటాలు పెద్దగా ఫలితాన్ని ఇవ్వలేదని భావిస్తున్నాయి. ప్రభుత్వం ఆర్థిక అంశాల విషయంలో వెనక్కి తగ్గే అవకాశం కనిపించక పోవడంతో అవి పునరాలోచనలో పడ్డాయి. దీంతో పాటు ప్రభుత్వానికి కంట్లో నలుసులా మారిన ఉద్యోగ సంఘాలకు రకరకాల చిక్కులు ఎదురు కావడంతో ప్రధాన సంఘాల నాయకులు కూడా మెత్తబడ్డారు.రాష్ట్ర ప్రభుత్వం వేతన చెల్లింపుల మీద గవర్నర్‌కు ఫిర్యాదు చేసిన ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు సూర్యనారాయణ నెలల తరబడి పోలీసుల నుంచి తప్పించుకోడానికి తిప్పలు పడాల్సి వచ్చింది. ఉద్యోగ సంఘం నాయకుడి హోదాలో కమర్షియల్ టాక్స్ విభాగంలో ఆయన చేసిన ఘనకార్యాలు పోలీసుల దర్యాప్తులో వెలుగు చూడటంతో మిగిలిన వాళ్లు అలర్ట్ అయ్యారు.వాణిజ్య పన్నుల శాఖలో జరిగిన వందల కోట్ల వ్యవహారం ప్రభుత్వం దృష్టికి రావడం పలువురు ఉద్యోగులు జైలు పాలైన తర్వాత మిగిలిన సంఘాల నాయకులు బెదిరి పోయారు.ఇక సచివాలయంలో సైతం పెద్ద సంఖ్యలో ఉద్యోగుల బదిలీలు జరిగాయి. డిప్యూటీ సెక్రటరీ, జాయింట్ సెక్రటరీ స్థాయిలో సెక్షన్ ఆఫీసర్ల బదిలీలు పెద్ద ఎత్తున జరిగిపోయాయి. ప్రభుత్వ ఉద్దేశం ఉద్యోగులకు స్పష్టం కావడంతో మిగిలిన వారు జారిపోయారు.అసెంబ్లీ ఎన్నికల్లో ప్రభుత్వంతో తేల్చుకోవాలనే ఆలోచన కూడా ప్రభుత్వ ఉద్యోగుల్లో ఉన్నట్లు చెబుతున్నారు. ఏపీలో దాదాపు 13లక్షల మంది ప్రభుత్వ ఉద్యోగులు ఉన్నారు. నాలుగున్నర లక్షల మంది ప్రభుత్వ ఉద్యోగులతో పాటు కార్పొరేషన్లు, ఉపాధ్యాయులు, యూనివర్శిటీలు, పెన్షనర్లను కలుపుకుంటే 13లక్షల మందికి పైగా ప్రభుత్వ వేతనాలు అందుకుంటారని చెబుతున్నారు.ఒక్కో ఉద్యోగి కుటుంబంలో నలుగురు సభ్యులు ఉంటారని లెక్కేసుకున్న 60 నుంచి 70లక్షల మంది ప్రభుత్వ ఉద్యోగుల కుటుంబాల్లో ఉంటారని ఉద్యోగ సంఘాలు చెబుతున్నాయి. దీంతో పాటు ప్రభుత్వ ఉద్యోగులు సమాజంలో పెద్ద ఎత్తున ఎన్నికలను ప్రభావితం చేయగలిగిన వారిగా చెబుతున్నారు.ఎన్నికల సమయంలో తమ ఆలోచనలకు అనుగుణంగా పోలింగ్ సరళిని ప్రభుత్వ ఉద్యోగులు ప్రభావితం చేస్తారని చెబుతున్నారు. అందుకే ఉద్యోగ సంఘాలన్నీ వ్యూహాత్మకంగా మౌనం పాటిస్తున్నాయని చెబుతున్నారు. ఉద్యమాలు, ఆందోళనలతో ఫలితం లేనందునే సమయం వచ్చే వరకు వేచి ఉండాలనే ధోరణిలో ఉద్యోగులు ఉన్నట్టు చెబుతున్నారు.

# రీ సర్వే చేస్తున్న టీడీపీ

తెలుగు దేశం

గుంటూరు, జనవరి 27,ప్రజాపాలన ప్రతినిధి :ఆంధ్రప్రదేశ్ లో వచ్చే ఎన్నికల కోసం తెలుగుదేశం పార్టీ సిద్ధమవుతుంది. మిత్రపక్షం జనసేనతో కలిసి ఎన్నికల బరిలో దిగేందుకు అన్ని రకాలుగా ఏర్పాట్లు చేసుకుంటుంది. ఇప్పటికే పార్టీ అధినేత చంద్రబాబు ఎన్నికల సభలు నిర్వహిస్తున్నారు. పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా బహిరంగ సభల్లో పాల్గొంటున్నారు. రా?కదలిరా పేరుతో నిర్వహిస్తున్న ఈ సభలకు ప్రజల నుంచి భారీ స్పందన వస్తుందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఈ గ్యాప్‌లో పార్టీకి సంబంధించిన ఇతర అంశాలపై చంద్రబాబు కసరత్తు చేసినట్లు తెలిసింది. ముఖ్యంగా అభ్యర్థుల ఎంపికకు సంబంధించి చంద్రబాబు ఎక్కువగా కసరత్తు చేస్తున్నట్లు సమాచారం. అయితే జనసేనతో కలిసి ఉమ్మడి మేనిఫెస్టోను విడుదల చేసిన తర్వాత అభ్యర్థుల జాబితా ప్రకటించాలని మొదట్లో అనుకున్నారు. సంక్రాంతి రోజు మొదటి విడత అభ్యర్థుల జాబితాను ప్రకటిస్తారని పార్టీ వర్గాలు చెప్పాయి. సుమారు 35 నుంచి 40 స్థానాలకు సంబంధించిన అభ్యర్థులతో జాబితా విడుదల చేస్తారని తెలిపారు. అయితే అదికాస్తా వాయిదా పడింది. భోగి పండుగకు ఒకరోజు ముందు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తో భేటీ అయ్యారు చంద్రబాబు. ఇరువురు నేతలు సుమారు మూడు గంటలపాటు చర్చించారు. ఉమ్మడి మేనిఫెస్టోతో పాటు అభ్యర్థుల ఎంపికపైనే ఎక్కువగా చర్చ జరిగినట్లు తెలిసింది. ఆ తర్వాత టీడీపీ ఒక్కటే కాకుండా టీడీపీ అభ్యర్థులతో పాటు పదిమంది జనసేన అభ్యర్థులను కూడా ప్రకటిస్తారని.. ఇద్దరు నేతలు ఒకేరోజు ఈ ప్రకటన చేస్తారని పార్టీ వర్గాల్లో చర్చ జరిగింది. చివరకు ఇది కూడా వాయిదా పడుతూ వచ్చింది. తాజగా టీడీపీ-జనసేన మొదటి విడత అభ్యర్థల జాబితా విడుదల మరింత ఆలస్యం అవుతుందని పార్టీ వర్గాల నుంచి అందుతున్న సమాచారం.తెలుగుదేశం పార్టీ మొదటి విడత అభ్యర్థుల ప్రకటన మరింత ఆలస్యం అయ్యే అవకాశం కనిపిస్తుంది. దీనికి పలు కారణాలున్నట్లుగా తెలుస్తోంది. టీడీపీతో పాటు జనసేనలోకి ఇతర పార్టీల నుంచి ఎక్కువ మంది నేతలు వచ్చి చేరుతుండటంతో పాటు ఒక్కో స్థానంలో అభ్యర్థులు కూడా ఎక్కువగా ఉండటం కారణంగా తెలుస్తోంది. కొన్ని స్థానాల్లో టీడీపీతో పాటు జనసేన అభ్యర్థులు కూడా రేసులో ఉండటంతో పాటు మరికొన్ని స్థానాల్లో టీడీపీ ఆశావహులు ఒకరికంటే ఎక్కవగా ఉండటం కూడా పార్టీకి ఇబ్బందిగా మారింది. దీంతో తెలుగుదేశం ఆశావహులు ఎక్కువగా ఉన్నచోట్ల చంద్రబాబు తిరిగి రీ సర్వేలు నిర్వహిస్తున్నారు. ఇప్పటికే ఇంచార్జిలు ఉన్నచోట కూడా టిక్కెట్లు ఆశించేవారు ఎక్కువగా ఉంటే వారిలో ఇద్దరు లేదా ముగ్గరు అభ్యర్థులపై ఐవీఆర్ ఎస్ సర్వే చేయిస్తున్నారు. ఆయా నియోజకవర్గాల్లో పార్టీ నేతలతో పాటు ప్రజల్లో ఎవరి మీద ఎక్కువ అభిమానం ఉంది, ఎవరికి మద్దతు ఎక్కువగా ఉందో అలాంటి వారిని ఎంపిక చేసేందుకు ఈ సర్వేలు నిర్వహిస్తున్నారని తెలిసింది. ఇలా చేసి అభ్యర్థులను ఎంపిక చేయడం ద్వారా రెండో అభ్యర్థి నుంచి వ్యతిరేకత ఉన్నప్పటికీ పార్టీకి పెద్దగా నష్టం ఉండదని అనుకుంటున్నారట. మరోవైపు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జిల మార్పు కూడా టీడీపీ జాబితా ఆలస్యానికి కారణం అని అంటున్నారు. సామాజిక సమీకరణాల ప్రకారం వైసీపీ ప్రకటించిన స్థానాల్లో అదే సామాజిక వర్గానికి ప్రాధాన్యత ఇచ్చేలా మార్పులు చేయాల్సి వస్తుందని అంటున్నారు. దీని ప్రకారం ముందుగా అనుకున్న కొన్ని స్థానాల్లో సామాజిక సమీకరణాల ప్రకారం అభ్యర్థులను మారుస్తున్నారని తెలిసింది. ఈ కారణాలతో నే టీడీపీ జాబితా ఆలస్యం అవుతుంది. ఈ నెలాఖరు లేదా ఫిబ్రవరి మొదటి వారంలో టీడీపీ-జనసేన జాబితా విడుదల చేసేలా రెండు పార్టీల నేతలు ముందుకెళ్తున్నట్లు తెలిసింది.


# వచ్చే నెలలో రైల్వే జోన్ కు శంకుస్థాపన




విశాఖపట్టణం, జనవరి 27,ప్రజాపాలన ప్రతినిధి :దాదాపు పదేళ్లుగా ఎదురు చూస్తున్న విశాఖ రైల్వే జోన్‌కు త్వరలో శంకు స్థాపన జరుగనుంది. విశాఖపట్నం కేంద్రంగా సౌత్ కోస్ట్ రైల్వే జోన్ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చిందని అనకాపల్లి ఎంపీ బీవీ సత్యవతి చెప్పారు.ఫిబ్రవరి మొదటి వారంలో రైల్వే జోన్ నిర్మాణానికి భూమిపూజ చేయనున్నట్లు ఎంపీ సత్యవతి వివరించారు. కేంద్ర ప్రభుత్వం సౌత్ కోస్ట్ రైల్వేజోన్ నిర్మాణానికి రూ.170 కోట్లు కేటాయించిందని, భూమిపూజకు రూ.10 కోట్లు విడుదల చేసిందని తెలిపారు. వడ్లపూడిలో రైల్వేస్థలం 100 ఎకరాలు ఉండగా, జీవీఎంసీ పరిధిలోని ముడసర్లోవలో 52 ఎకరాల స్థలాన్ని కూడా రైల్వే అధికారులకు అప్పగించినట్లు వివరించారు.ఇప్పటికే సౌత్ కోస్ట్ రైల్వే జోన్‌కు ఓఎస్‌డీ స్థాయి అధికారిని కేంద్ర ప్రభుత్వం విశాఖలో నియమించిందని పేర్కొన్నారు. ప్రజల అభీష్టాన్ని, రాష్ట్ర ప్రభుత్వం అభ్యంతరాన్ని గౌరవించి విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ విషయంలో కేంద్రం వెనక్కి తగ్గిందని చెప్పారు.విభజన చట్టంలోని అంశాలను కేంద్ర ప్రభుత్వం దశలవారీగా అమలు చేస్తోందని చెప్పారు. 'ప్రత్యేక హోదా వద్దు ప్రత్యేక ప్యాకేజీ ముద్దు..' అని ప్రకటించిన చంద్రబాబు గతాన్ని మరిచిపోయినా... జనం ఇంకా గుర్తుంచుకున్నారని ఆమె అన్నారు.రాజశేఖరరెడ్డి గోదావరి జలాలను ఇచ్ఛాపురం వరకూ అందించాలని పోలవరం ప్రాజెక్టును చేపడితే చంద్రబాబు నాయుడు అడ్డుకున్న రోజులను గుర్తెరగాలని పేర్కొన్నారు. ప్రాజెక్టును పూర్తిచేయాలంటే సుమారు రూ.56 వేల కోట్లు ఖర్చవుతుందని, ఈ విషయంపై కేంద్ర జలవనరుల శాఖమంత్రితో చర్చించామని ఎంపీ సత్యవతి చెప్పారుఅనకాపల్లి జిల్లా కశింకోట మండలం తాళ్లపాలెం నుంచి శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం వరకు ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పనులు భూసేకరణలో ఇబ్బందుల కారణంగా ముందుకు సాగలేదని, చోడవరం మండలంలో ఒక గ్రామ ప్రజలు సహకరించకపోవడంతో పనుల్లో జాప్యం జరిగిందన్నారు.ఉత్తరాంధ్ర అభివృద్ధి కోసం చంద్రబాబు, పవన్‌కళ్యాణ్, మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ, ఇతర నేతలు గత ఐదేళ్లలో ఏనాడూ కేంద్ర మంత్రులను కలవేలదని సత్యవతి ఆరోపించారు

# వైసీపీలో కొత్త హుషారు

విజయవాడ, జనవరి 27, ప్రజాపాలన ప్రతినిధి : ఉమ్మడి కృష్ణా జిల్లా వైసీపీలో కొత్త హుషారు కనపడుతోంది. నిన్నటి వరకూ అలకబూనిన మల్లాది విష్ణు కూడా పార్టీ నిర్ణయమే శిరోధార్యమని ప్రకటించడంతో బెజవాడలో మళ్లీ సత్తా చాటుతామని ఆ పార్టీ నేతలు ధీమా వ్యక్తంచేస్తున్నారు. ఈనెల 30 జిల్లా పార్టీ కేడర్‌తో సీఎం జగన్ నిర్వహించే సమావేశానికి సైతం భారీగా తరలివెళ్లేలా కసరత్తు చేస్తున్నారు. ఒకప్పుడు తెలుగుదేశం పార్టీ కంచుకోటగా ఉన్న ఉమ్మడి కృష్ణా జిల్లాలో గత ఎన్నికల్లో వైసీపీ దూసుకుపోయింది. ఈసారి కూడా గత ఎన్నికల ఫలితాలే పునరావృతం అయ్యేలా అధిష్టానం జిల్లాపై ముందు నుంచే ఫుల్ ఫోక్స్ చేసింది. ఇందులో భాగంగా జిల్లాలో ముగ్గురు సిట్టింగ్‌లకు సీట్లు నిరాకరించింది వైసీపీ అధిష్టానం. పెనమలూరు ఎమ్మెల్యే పార్థసారథి, తిరువూరు ఎమ్మెల్యే రక్షణ నిధి, విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు స్థానంలో కొత్త ఇంచార్జిలను నియమించింది.విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు స్థానంలో పక్క నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా ఉన్న వెలంపల్లి శ్రీనివాస్‌కు ఇంచార్జి బాధ్యతలు అప్పగించారు. పార్థసారథి, రక్షణ నిధిలు పార్టీ అధిష్టానం నిర్ణయంపై అసంతృప్తి వ్యక్తం చేసినప్పటికీ.. మల్లాది విష్ణు మాత్రం మౌనంగా ఉండిపోయారు. వెలంపల్లికి సహకారం అందించేది లేనిది కూడా స్పష్టంగా చెప్పలేదు. విష్ణుతో పలుమార్లు వెలంపల్లి భేటీ అయినప్పటికీ ఆయన నుంచి ఎలాంటి హామీ రాలేదు. చివరకు సెంట్రల్ నియోజకవర్గం అభివృద్ధిపై వెలంపల్లి విజయవాడ




కార్పొరేటర్లతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ మీటింగ్‌కు కూడా మల్లాది హాజరుకాలేదు. దీంతో అసలు మల్లాది విష్ణు ఏం చేయనున్నారనే అనుమానం మొదలైంది. విష్ణు లేకుండానే సెంట్రల్ నియోజకవర్గ బాధ్యతలు చేపట్టిన వెలంపల్లి డివిజన్ పర్యటనలు మొదలుపెట్టారు. అప్పటికే విష్ణు వెంట ఉండే కార్పొరేటర్లు చాలామంది వెలంపల్లికి మద్దతు ప్రకటించారు. సెంట్రల్ నియోజకవర్గంలో తన కొత్త కార్యాలయం ప్రారంభోత్సవానికి విష్ణును వెలంపల్లి ఆహ్వానించారు. ఈ కార్యక్రమానికి కొన్ని గంటల ముందు మల్లాది విష్ణు తన అనుచరులు,పార్టీ నాయకులు, కార్యకర్తలతో అత్యవసర సమావేశం ఏర్పాటుచేశారు. వెలంపల్లికి సహకిరంచేది లేదని చాలామంది మల్లాదు సన్నిహితులు చెబుతున్నా.. మల్లాది విష్ణు మాత్రం మెట్టు దిగారు. పార్టీ నిర్ణయమే తనకు శిరోధార్యం అని కార్యకర్తలకు తేల్చి చెప్పారు. దీంతో మల్లాది మెత్తబడిపోయారు. అన్ని ఊహాగానాలకు చెక్ పెడుతూ వెలంపల్లి కొత్త కార్యాలయ ప్రారంభోత్సవానికి మల్లాది విష్ణు హాజరయ్యారు. పార్టీ కొత్త ఆఫీస్ వద్దకు వచ్చిన మల్లాది విష్ణు, వెలంపల్లి ఒకరినొకరు ఆప్యాయంగా ఆలింగనం చేసుకున్నారు. ఈ సీన్ తో సెంట్రల్ నియోజకవర్గ వైసీపీలో నెలకొన్న అన్ని గొడవలకు ఫుల్ స్టాప్ పడినట్లయ్యింది. ఇదే వేదికపై పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణా రెడ్డితో పాటు ఎంపీ కేశినేని నాని, ఇతర ముఖ్య నేతలు కూడా ఉన్నారు. విష్ణుకు మరింత పెద్ద బాధ్యతలు అప్పగించనున్నట్లు సజ్జల చెప్పారు.మరోవైపు ఉమ్మడి కృష్ణా జిల్లాలో నూజివీడు, కైకలూరు మినహా మిగిలిన నియోజకవర్గాల ఇంచార్జిలు, పరిశీలకులతో రీజినల్ కోఆర్డినేటర్లు ఆళ్ల అయోధ్య రామిరెడ్డి, మంత్రి రాజశేఖర్ సమావేశమయ్యారు. ఈనెల 27 నుంచి సీఎం జగన్ రాష్ట్రంలోని ఐదు ప్రాంతాల్లో కేడర్‌తో సమావేశాలు ఏర్పాటు చేసారు. పలు జిల్లాల పార్టీ శ్రేణులను కలిపి ఒకచోట సమావేశం అవుతారు. దీంట్లో భాగంగా ఈనెల 30న ఏలూరులో వైసీపీ ప్రాంతీయ సదస్సు జరగనుంది. ఈ సదస్సులో ఉమ్మడి పశ్చిమ గోదావరి,ఉమ్మడి కృష్ణా జిల్లాల కేడర్‌తో సీఎం సమావేశం కానున్నారు. ఆ జిల్లాల్లోని నియోజకవర్గాల్లో ఉన్న గృహసారథులు, గ్రామస్థాయి ముఖ్య నాయకులు, క్రియాశీలక కార్యకర్తలు ఈ సమావేశానికి హాజరుకానున్నారు. ఒక్కో నియోజకవర్గం నుంచి పదివేల మంది పార్టీ ప్రతినిథులు ఈ సమావేశానికి హాజరయ్యేలా చూడాలని ఈ సమావేశంలో నేతలు దిశానిర్ధేశం చేశారు. కేడర్ ను సీఎం జగన్ దగ్గర చేసుకోవడం ద్వారా వచ్చే ఎన్నికల్లో గెలుపుపై వారికి దిశానిర్ధేశం చేస్తారని ఆ పార్టీ నేతలు చెప్పారు. సీఎం జగన్ ప్రాంతీయ సమావేశానికి ముందు జిల్లాలో మొత్తం పరిస్థితులు చక్కబడ్డాయని వారు సంతోషం వ్యక్తంచేస్తున్నారు. గత ఎన్నికల్లో ఉమ్మడి కృష్ణా జిల్లాలో 16 స్థానాల్లో మొత్తం 14 స్థానాల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయం సాధించింది. తిరిగి వచ్చే ఎన్నికల్లో కూడా ఇదే రిపీట్ చేస్తామని ధీమా వ్యక్తంచేస్తున్నారు ఆ పార్టీ నేతలు.

# సచివాలయాలే జాయింట్ సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులు

విజయవాడ, జనవరి 27, ప్రజాపాలన ప్రతినిధి :ఏపీ సర్కార్ మరో కీలక నిర్ణయం తీసుకుంది. గ్రామ, వార్డు సచివాలయాలను జాయింట్ సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులుగా గుర్తిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.రాష్ట్ర వ్యాప్తంగా పేదలకు 31 లక్షల ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్ ప్రక్రియ మొదలుకానుంది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. సచివాలయాల్లోని పంచాయతీ కార్య దర్శులు, వార్డు అడ్మినిస్ట్రేషన్ కార్య దర్శులను జాయింట్ సబ్ రిజిస్ట్రార్లుగా గుర్తిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటికే గ్రామ, వార్డు సచివాలయాల్లో 10 రకాల సేవలను అందిస్తున్నారు. ఇకపై గ్రామ, వార్డు సచివాలయాలు జాయింట్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలుగా సేవలందించనున్నారు. జగనన్న శాశ్వత స్థల హక్కు పథకం ద్వారా పేదలకు ఇంటి పట్టాలకు రిజిస్ట్రేషన్లు జరుగనుంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఈ కీలక ఉత్తర్వులు జారీచేసింది. సచివాలయాలను జాయింట్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలుగా గుర్తించి జారీ చేసిన గెజిట్ నోటిఫికేషన్ తక్షణమే అమల్లోకి వస్తుందని సీఎస్ జవహర్‌రెడ్డి పేర్కొన్నారు. ఏపీ రిజిస్ట్రేషన్ యాక్ట్-1908 ఈ చట్టంలోని నెంబరు 16 సెక్షన్ 7 సబ్ సెక్షన్(1) కింద ఉన్న అధికారాలను అమలు చేయడంలో ఇతర నోటిఫికేషన్లను పాక్షికంగా సవరించినట్లు ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది. ఈ మేరకు చర్యలు తీసుకోవాలని పంచాయతీ రాజ్ కమిషనర్, గ్రామ, వార్డు సచివాలయాలశాఖ డైరెక్టర్, రెవెన్యూ స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ కమిషనర్ తోపాటు అన్ని జిల్లాల కలెక్టర్లను సీఎస్ ఆదేశించారు.గ్రామ, వార్డు సచివాలయాల్లో రిజిస్ట్రేషన్ చేసేందుకు అనుమతి ఇస్తూ ప్రభుత్వం ఇప్పటికే ఉత్తర్వులు జారీ చేసింది. 2,526 గ్రామాల్లో రిజిస్ట్రేషన్లు చేసేందుకు అనుమతులు మంజూరు చేసిన సంగతి తెలిసిందే. భూముల రీ సర్వే పూర్తై, ఎల్‌పీఎం నంబర్ వచ్చిన గ్రామాల్లో ఈ సేవలు అందుబాటులోకి వచ్చాయి. ముందుగా 51 గ్రామాల్లో ప్రయోగాత్మకంగా ఈ విధానాన్ని అమలు చేయగా, రెండోదశలో 1500 సచివాలయాల్లో అమలు చేశారు. మూడో దశలో 2,526 గ్రామ సచివాలయాల్లో రిజిస్ట్రేషన్ సేవలు ప్రారంభించారు. గ్రామ, వార్డు సచివాలయాలను జాయింట్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలుగా ప్రభుత్వం నోటిఫై చేసింది. తాజాగా మరికొన్ని గ్రామాలకు ఈ సేవలను విస్తరిస్తూ ఆదేశాలు ఇచ్చారు. సచివాలయాల కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లకు రిజిస్ట్రేషన్ వ్యవహారాలపై శిక్షణ కూడా ఇచ్చారు. సచివాలయాల్లో రిజిస్ట్రేషన్ సేవలు అందుబాటులోకి వస్తే ఆస్తుల రిజిస్ట్రేషన్లను మరింత సులభతరం అవుతాయని ప్రభుత్వం భావిస్తుంది.

# రామ్‌చరణ్ కొత్త సినిమాలో ఆలియా!



ఆర్ఆర్ఆర్ హిట్ తో పాన్ ఇండియా స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్న నటుడు రామ్ చరణ్. ఇప్పుడు శంకర్ దర్శకత్వంలో గేమ్ ఛేంజర్ సినిమా షూటింగ్ లో ఫుల్ బిజీగా ఉన్నాడు. ఈ సినిమాలో విభిన్న వేషధారణలు, వైవిధ్యమైన ఆహార్యంతో చరణ్ అలరించనున్నట్లు సమాచారం. అక్టోబర్ లో ఈ మూవీ ప్రేక్షకుల ముందుకు రానుంది. కాగా రామ్ చరణ్ తదుపరి సినిమా ప్రీ ప్రొడక్షన్, కాస్టింగ్ పనులు కూడా జరుగుతున్నాయి. బుచ్చిబాబు డెరెక్షన్ లో ఈ మూవీ తెరకెక్కనుంది. స్పోర్ట్స్, గ్రామీణ నేపథ్యంలో సాగే ఈ సినిమాలో చరణ్ పాత్ర ఛాలెంజింగ్ గా ఉంటుందని సమాచారం. అయితే ఈ సినిమాలో హీరోయిన్ గా ఎవరిని ఎంపిక చేయనున్నారనేది సస్పెన్స్ గా మారింది. హీరోయిన్ కోసం ఆలియా భట్, జాన్వీ కపూర్ పేర్లు బలంగా వినిపిస్తున్నాయి. ఈ ఇద్దరిలో ఆలియాకే ఎక్కువగా ఛాన్స్ ఉన్నట్లు తెలుస్తోంది. ఆలియా ఇంతకుముందు చరణ్ సరసన ఆర్ఆర్ఆర్ లో సీతగా నటించి మెప్పించడం.. ఇప్పటికే సౌత్ కి ఆమె సుపరిచితురాలు కావడం ఆమెకు ప్లస్ పాయింట్స్ గా చెప్పవచ్చు. ఇటీవలె బుచ్చిబాబు టీమ్ కూడా ఆలియాను సంప్రదించిందని.. ఆమె కూడా అందుకు ఓకే చెప్పిందని సమాచారం. ప్రస్తుతం వాసన్ బాలాతో జిగ్రా షూటింగ్‌లో బిజీగా ఉంది ఆలియా. ఇందులో ఆమె ప్రధాన పాత్ర పోషిస్తుండగా, తన సొంత నిర్మాణ సంస్థ ఎటర్నల్ సన్‌షైన్ ప్రొడక్షన్ ఈ చిత్రానికి సహ నిర్మాణ సంస్థగా వ్యవహరిస్తోంది. సెప్టెంబర్ 2024లో ఈ సినిమా థియేటర్లలోకి రానుంది.


## స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

SNEHA MACS | SNEHA CLUB PAY BACK TO SOCIETY

(Regd. No.AMC/VSP/DCO/2008/2446 Dated 07-03-2008)

SNEHA GROUP OF ORGANISATIONS SNEHA CLUB 23 YEARS CELEBRATIONS

**BENEFITS**

- Safe and confidential
- High rate of Interest On Deposits
- No Income Tax deduction on Interest Payment
- Financial growth to all
- Support Your Business
- Easy Sanction of loan to share holders
- Dividend paid to the Share holders (since 10 Years)

**Schedule of Interest Rates on Fixed & R.D.Accounts**

| Term | | General | Senior Citizens |
|---|---|---|---|
| 91 Days | - 179 Days | 8.25% | 8.75% |
| 180 Days | - 1 Year | 9.25% | 9.75% |
| 1Year | - 2 Years | 10.25% | 10.50% |
| 2 Years | - 3 Years | 10.50% | 10.75% |
| 3 Years | - 5 Years | 11.00% | 11.50% |
| Above 5 Years | | 12.00% | 12.50% |
| Saving Bank A/C | | 5.00% | 5.00% |
| Recurring deposit | | 6.00% | 6.50% |

**Money Multiplier Scheme**
Your valuable money is Double in **7 Years**
Minimum 10,000/- and above

**SPS**
సంవత్సరానికి11.00%వడ్డీ ఇవ్వబడును. మీ డిపాజిట్ పై లభించే వడ్డీ

| | |
|---|---|
| రూ. 1,00,000/- | రూ. 11,000/- |
| రూ. 5,00,000/- | రూ. 55.000/- |
| రూ. 10,00,000/- | రూ. 1,10,000/- |

*షరతులు వర్తిస్తాయి

ఆంధ్రప్రదేశ్ : విశాఖపట్నం : 0891-2791205,9246663046,7660027696 చింతలపూడి : 7660027675
తెలంగాణ : హైదరాబాద్ : 040-23233989, 7660027682 పొన్నూరు : 9618444604

ఆంధ్రప్రదేశ్ : డోర్.నెం.50-61-3, సీతంపేట, రాజేంద్రనగర్, విశాఖపట్నం-530016
తెలంగాణ : డోర్.నెం. 6-29÷3,మూడవ అంతస్తు , దౌలత్‌ప్లాజ, లక్డీకాపూల్, హైదరాబాద్-500 004.
E-mail:snehamacsltd@gmail.com




## తాతయ్య ఒడిలో క్లీంకార ముద్దు ముద్దుగా!



మెగాస్టార్ చిరంజీవి సెకెండ్ ఇన్నింగ్స్ ఎంతో సంతోషంగా సాగిపోతుంది. రాజకీయాల నుంచి నిష్క్రమించిన తర్వాత తాను మొదటిగా ఇష్టపడిన రంగం వైపే మళ్లీ వెళ్లి సినిమాలు చేసుకుంటున్నారు. తనని అభిమాన స్టార్ గా ప్రేక్షకాభిమానులు అలరించాలని భావించి చిరు సెకెండ్ ఇన్నింగ్స్ ని ముందుకు తీసుకెళ్తున్నారు. ఇక కుటుంబంలో పెద్దగా తనవంతు బాధ్యతల్ని సైతం అన్నింటిని నెరవేర్చేసారు. కుమారుడు ..కుమార్తె లకు పెళ్లిళ్లు చేసేసారు. మనవరాళ్లు... మనవళ్లతోనూ ఎంతో సంతోషంగా గడుపు తున్నారు. ఇప్పుడాయన కాలక్షేపమంతా మనవలే. ఇంతకన్నా ఈ జీవితానికి కావాల్సింది ఇంకేముందు అంటూ ఎంతో సంతోషంగా కనిపిస్తున్నారు. ఇక రిపబ్లిక్ డేని పురస్కరించుకుని దేశ అత్యున్నత రెండవ పౌర పురస్కారం పద్మవి భూషణ్ కూడా వరించింది. ఈ అవార్డుల పట్ల ఆయన ఎంతో సంతోషంగా ఉన్నారో తెలిసిందే. తాను ఊహించనది జరిగింది అంటూ ఎంతో ఆనందం వ్యక్తం చేసారు. ఇక సినిమా షూటింగ్ లు లేకపోతే చిరంజీవి ఇంట్లో ఎలా ఉంటారో తెలిసిందే. కొంత సమయాన్ని కిచెన్ రూమలో పాస్ చేస్తారు్ మరికొంత సమయాన్ని మనవలతో ఆడుకోవాడనికి కేటాయిస్తారు. తాజాగా మనవరాళ్లతో కలిసి దిగిన ఓ ప్రత్యేక ఫోటోని కోడలు ఉపాసన ఇన్ స్టాలో షేర్ చేసారు. అందులో పెద్ద కుమార్తెఓ సుష్మిత ఇద్దరు పిల్లలు.. చిన్న కుమార్తె శ్రీజ ఇద్దరు పిల్లలతో పాటు రామ్ చరణ్ స్వీట్ డాటర్ క్లింకారా కూడా ఉంది. అందరిలో పాపాయి క్లీంకార. దీంతో గారాల మనవరాల్ని చిరు ఒడిలో కుర్చోబెట్టుకుని ఆడిస్తున్నారు. ఆ సమయంలో అందరితో పాలు కలిసిదిగిన ఫోటో ఇది. అయితే క్లీంకార ముఖాన్ని మాత్రం బ్లర్ చేసారు. క్లీంకార ఎవరి పోలికలతో ఉంది? అన్నది ఇంకా తెలియదు. ఇప్పటివరకూ పాపాయి ఫోటోని ఎక్కడా లీక్ చేయలేదు. మంచి ముహూర్తం చూసి అభిమానులకు క్లీంకారని పరిచయం చేస్తారు. ఇందులో క్లీంకార ఎంతో ముద్దుగా ఉంది. ఎరుపు రంగు గౌను వేసుకుని తాతయ్య ఒడిలో కూర్చుని పాపాయి చిరునవ్వులు చిందిస్తుంది.

## పుష్ప బడ్జెట్.. ఎందుకంత పెరిగినట్లు?

సినీ ఇండస్ట్రీలో తెరకెక్కుతున్న మోస్ట్ అవైటెడ్ మూవీస్ లో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ పుష్ప: ది రూల్ ఒకటి. 2021లో రిలీజైన పుష్ప: ది రైజ్.. పాన్ ఇండియా స్థాయిలో ఎంత పెద్ద విజయం సాధించిందో అందరికీ తెలిసిందే. ఈ మూవీకి సీక్వెల్ మొదలైనప్పటి నుంచి సినీ ప్రియుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. అవి అంతకంతకూ పెరుగు తన్నాయే తప్ప తగ్గట్లేదు. బన్నీ ఫ్యాన్స్ అంచనాలను అందుకోవడానికి డైరెక్టర్ సుకు మార్ అండ్ టీమ్ మామూలుగా కష్టపడట్లేదని సినీ వర్గాల్లో టాక్ నడుస్తోంది. సుక్కూ మాస్టర్ తన టీమ్ తో ఫుల్ కసరత్తు చేస్తున్నారట. సినిమాలోని చిన్న చిన్న సీన్లు తీయడానికి కూడా అన్నుకున్న టీమ్ కన్నా ఎక్కువ సమయం పడుతోందట. ప్రస్తుతం హైదరాబాద్ లో భారీ సెట్లు వేసి షూట్ చేస్తున్నారట. గంగమ్మ జాతర సీక్వెన్స్ అయితే ఒక రేంజ్‌లో తెరకెక్కించారట. రూ. 350 కోట్లతో



పుష్ప సీక్వెల్ ను తీయాలని మేకర్స్ ముందుగా ప్లాన్ చేశారట. కానీ ఫెర్ఫెక్ట్ అవుట్ పుట్ ఇచ్చేందుకు కొన్ని సీన్లను రీషూట్ చేస్తున్నారట. దీంతో ఇప్పుడు మూవీ బడ్జెట్ డబుల్ అయిందట. సుమారు రూ. 600 కోట్ల వరకు ఖర్చు అవుతుందని టాక్ వినిపిస్తోంది. అదే నిజమైతే.. రూ. 500 కోట్ల బడ్జెట్ తో తెరకెక్కిన నాలుగో పాన్ ఇండియా చిత్రంగా పుష్ప నిలవనుంది. ఇప్పటికే ఆర్ఆర్ఆర్, ఆదిపురుష్, కల్కి 2898 ఈ ఘనతను సాధించాయి ఈ చిత్రంలో కూడా అల్లు అర్జున్ సరసన నేషనల్ క్రష్ రష్మిక నటిస్తోంది. మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నవీన్ యెర్నేని, రవిశంకర్ నిర్మిస్తున్నారు. దేవీ శ్రీప్రసాదే ఈ చిత్రానికి కూడా సంగీతం అందిస్తున్నారు. ఫహద్ ఫాజిల్, జగపతి బాబు, ప్రకాశ్ రాజ్, సునీల్, అనసూయ భరద్వాజ్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఆగస్టు 15వ తేదీన ఈ సినిమా రిలీజ్ చేయనున్నామని మేకర్స్ ఇప్పటికే ప్రకటించారు. అయితే ఈ మూవీ విడుదల వాయిదా పడుద్దని గత కొద్ది రోజులుగా వార్తలు వసున్నాయి ఆగస్టులో కాకుండా క్రిస్మస్ కానుకగా రిలీజ్ అవుద్దని జోరు గా ప్రచారం సాగుతోంది. ఈ వార్తలపై ఇటీవలే బన్నీ టీమ్ క్లారిటీ ఇచ్చింది. ముందుగా ప్రకటించిన తేదీకే సినిమా రిలీజ్ అవుతుందని చెప్పింది. జూన్ కల్లా ఫస్ట్ కాపీ కూడా రెడీ అవ్వుద్దని స్పష్టం చేసింది. మరేం జరుగుతుందో చూడాలి.

## తెలుగు చిత్ర పరిశ్రమకి చిరంజీవి మూడో కన్ను..



వెంకయ్యనాయుడు, చిరంజీవి

కథానాయకుడు, సమాజ సేవకుడు చిరంజీవికి కేంద్ర ప్రభుత్వం పద్మ విభూషణ్ పురస్కారం ప్రకటించిన విషయం విదితమే. ఆయనతో పాటు ఈ ఏడాది మాజీ ఉపరాష్ట్రపతి ఎం వెంకయ్య నాయుడుని సైతం పద్మ విభూషణ్ వరించింది. ఈ ఇద్దరు పద్మ విభూషణులు శుక్రవారం ఆత్మీయంగా కలవడం విశేషం. వెంకయ్య నాయుడు మాట్లాడుతూ, 'తెలుగు చిత్ర పరిశ్రమకు ఎన్టీ రామారావు, అక్కినేని నాగేశ్వరరావు రెండు నేత్రాలు అయితే చిరంజీవి మూడో నేత్రం. ఆయన త్రినేత్రుడు. చిరంజీవి పద్మ విభూషణ్‌కి పూర్తిగా అర్హులు. సరైన సమయంలో భారత ప్రభుత్వం ఆయనకు సముచిత గౌరవం ఇచ్చింది' అని అన్నారు. 'చాలా విషయాల్లో నేను వెంకయ్య నాయుడుని స్ఫూర్తిగా తీసుకుంటా. ఆయన్ను పద్మ విభూషణ్ అవార్డుతో భారత ప్రభుత్వం సత్కరించడం, గౌరవించడం నాకు చాలా సంతోషంగా ఉంది' అని అన్నారు.

### ఈ పురస్కారాన్ని ఊహించలేదు : చిరు

శుక్రవారం చిరంజీవి బ్లడ్ బ్యాంక్‌లో రిపబ్లిక్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. జెండా వందనం చేసిన అనంతరం చిరంజీవి మాట్లాడుతూ, 'ఈ రిపబ్లిక్ డే నా వరకు ఎంతో ప్రత్యేకతను సంతరించుకుంది. అందుకు కారణం.. నా 45 ఏళ్ల సుదీర్ఘ ప్రయాణంలో నేను ఈ సినీ కళామతల్లికి సేవ చేసుకున్నాను. అలాగే కళాకారులకు సామాజిక బాధ్యత కూడా ఉంది అనేదాన్ని నా బాధ్యతగా భావించాను. నేను చేసిన ఈ సేవలను గుర్తించి 2006లో నాకు పద్మ భూషణ్ అవార్డునిచ్చారు. ఆదే చాలా ఎక్కువ ప్రోత్సాహానిచ్చింది. అయితే పద్మవిభూషణ్ అవార్డును నేను ఊహించలేదు. 2024లో నా కళ, సామాజిక సేవలను గుర్తించి పద్మవిభూషణ్‌ను కేంద్ర ప్రభుత్వం ప్రకటించటం అనేది ఎంతో సంతోషాన్నిస్తుంది. అభిమానుల ప్రోత్సాహం ఇలాగే ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను' అని అన్నారు.

దేశ వ్యాప్తంగా సినిమా రంగానికి సంబంధించి చిరంజీవితోపాటు అలనాటి మేటి నటి వైజయంతి మాలకు పద్మవిభూషణ్ లభించగా, నటుడు విజయకాంత్‌కు మారణాంతరం పద్మ భూషణ్ వరించడం విశేషం. అలాగే బాలీవుడ్ స్టార్ మిథున్ చక్రవర్తికి పద్మభూషణ్, నేపథ్య గాయని ఉషా ఉతుప్‌కి కూడా పద్మ భూషణ్ పురస్కారాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.




విజయకాంత్, వైజయంతి మాల




మిథున్ చక్రవర్తి, ఉషా ఉతుప్

Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16. and SREE SESHASAI ENTERPRISES "D.NO : 3-88, "C/O CHANDRA THEATER," GOSALA VILLAGE, "MAIN ROAD, PENAMALURU MANDAL, KRISHNA DT, ANDHRAPRADESH, India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com
PIN: 521151."MOBILE :9912333140 Email : sreeseshasaivja@gmail.com.